www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 14 ఫిబ్రవరి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

కాళేశ్వరం ప్రాజెక్టు అనుమానాల కోసమే
## మేడిగడ్డ ప్రమాణం



2






# హెచ్‌పీ బండ.. బాదుడు

- గ్యాస్ డెలివరీలో పైసా వసూల్
- ఇష్టారాజ్యంగా భద్రాద్రి జిల్లా గ్యాస్ ఏజెన్సీలు
- అక్రమమార్గంలో అదనపు వసూళ్లు
- దగ్గరలో ఉన్న గ్యాస్ ఏజెన్సీ నయం: ప్రజలు

గిరిజన మండలాన్ని ఆసరాగా చేసుకుంటున్న భద్రాద్రి జిల్లా గ్యాస్ ఏజెన్సీలు విచ్చలవిడి దోపిడీలకు కంకణం కట్టుకున్నారు. దీనికి నిదర్శనమే గ్యాస్ డెలివరీ చేస్తున్న వ్యక్తులు అందిన కాడికి దండుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న కారేపల్లి మండలం గ్యాస్ (హెచ్ పీ) ఏజెన్సీలు శ్రీలక్ష్మి, తేజస్విని మాత్రం భద్రాద్రి జిల్లా ఇల్లందులో ఉన్నాయి. వీటికి అనుసంధానంగా ఉన్న కారేపల్లి మండల గిరిజన, అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుంటు అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు.

*– కారేపల్లి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)*

2లో

# ఎందుకీ డ్రామాలు.?

- అసెంబ్లీకి రాకుండా కేసీఆర్ సభ పెట్టడమా?
- అసెంబ్లీని వాయిదా వేసి సీఎం, మంత్రులు కాళేశ్వరం ఎందుకు వెళ్లారు?
- తెలంగాణలో మెజారిటీ సీట్లు బీజేపీవే
- మోదీ లేని దేశాన్ని ఎవరూ ఊహించుకోవడం లేదు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగిన సంజయ్
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్ ):** కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలు జరిగాయని, సబ్ కాంట్రాక్ట్ సంస్థ చేసిన నాసిరకం పనులవల్లే మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోయాయని విజిలెన్స్ నివేదిక స్పష్టం చేస్తున్నా ఎందుకు చర్య తీసుకోవడం లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకుండా కేసీఆర్ నల్లగొండలో సభ నిర్వహించడమేంటని ప్రశ్నించారు. నల్లగొండ సభ ప్రెస్ మీట్ ను తలపించిందే తప్ప చెప్పుకోవడానికేమీ లేదన్నారు. ఒకరేమో అసెంబ్లీకి ముఖం చాటేసి సభ పేరుతో డ్రామాలాడుతుంటే.. ఇంకొకాయనేమో ఏకంగా అసెంబ్లీనే వాయిదా వేసి మంత్రులు, ఎమ్మెల్యేలను వెంట బెట్టుకుని వెళుతున్నారు. అసెంబ్లీ అంటే అంత చులకనా అసెంబ్లీ ప్రతిష్టను దెబ్బతీస్తారా అంటూ మిగతా2లో



ఛలో నల్గొండ సభ.. పిడికెడు మందికోసం కాదూ..

# తెలంగాణ అందరి కోసం...

- ఛలో నల్గొండ ... రాజకీయ సభ కాదు... ఉద్యమ సభ.
- ఓట్ల కోసం నంగనాచి కబుర్లు చెప్పే సన్నాసులు వస్తున్నారు.. జాగ్రత్త
- గతంలో తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడాం.. ఇప్పుడు నీళ్లకోసం కొట్లాడుతున్నాం
- ప్రజల దీవెనతో 10 ఏళ్ళు పాలించినాం..
- ఏనాడూ కూడా నీళ్ల సమస్య రాలేదు
- ఒక పిలుపుకే కార్యకర్తలు పులుల్లా వచ్చారు
- టిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

వివరాలు 7లో

## ఎందుకీ డ్రామాలు.?

మండిపడ్డారు.ప్రజాహిత యాత్రలో భాగంగా 4వ రోజు యాత్ర చేస్తున్న బండి సంజయ్ రాత్రి 7.45 గంటలకు సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై విరుచుకుపడ్డారు. అందులోని ఈరోజు కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు చూసి జనం నవ్వుకుంటున్నరు. అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేసి కేసీఆర్ నల్లగొండలో సభ పెడితే%ూ% ఏకంగా అసెంబ్లీని వాయిదా వేసి సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలంతా కాళేశ్వరం వెళ్లారు. నేనడుగుతున్నా. కాళేశ్వరంను ఇంతకు ముందే మంత్రులు సందర్శించారు. ఇంజనీరింగ్ నిపుణులు విచారణ జరిపి నివేదికిచ్చారు. కేంద్ర బృందం కూడా విచారణ చేసి నివేదిక ఇచ్చింది. విజిలెన్స్ ఇచ్చిన నివేదికలో సబ్ కాంట్రాక్ట్ సంస్థ నిర్వాకంవల్లే మేడిగడ్డ పిల్లర్లు కూలి పరిస్థితి ఏర్పడిందని స్పష్టం చేసింది. అయినా మళ్లీ కాళేశ్వరం పేరుతో డ్రామాలు చేయడమేంది? సిబీఐ ఎందుకు విచారణ జరపడం లేదు? సదరు సబ్ కాంట్రాక్ట్ సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు లక్ష కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసిన కేసీఆర్ కుటుంబ ఆస్తులను ఎందుకు జప్తు చేయడం లేదు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిన కాంగ్రెస్ పార్టీ డ్రామాలు చేస్తుంటే బీఆర్ఎస్ వారికి సహకరిస్తూ క్రిష్ణా నీటి వాటా పేరుతో నాటకాలాడుతోంది.హామీలు అమలు కావాలంటే రూ.5 లక్షల నిధులు కావాలి. బడ్జెట్ లో ఆ మేరకు నిధులు కేటాయించకపోవడమే పెద్ద మోసం. ఎన్నికల షెడ్యూల్ రాబోతోంది. ఆలోపే ఎందుకు హామీలను అమలు చేయడం లేదు ఎన్నికల షెడ్యూల్ సాకుతో తప్పించుకోవాలని కాంగ్రెస్ చూస్తుంటే బీఆర్ఎస్ సహకరిస్తోంది. అందులో భాగంగానే ఒకరిపై ఒకరు తిట్టుకుంటూ డ్రామాలాడుతున్నారు. ఎందుకంటే దేశవ్యాప్తంగా బీజేపీ పవనాలు వీస్తున్నాయి. తెలంగాణలోనూ మెజారిటీ సీట్లను బీజేపీ గెలవ బోతోంది. ఇది తెలిసే రెండు పార్టీలు నాటకాలాడుతున్నాయి.ఈరోజు స్వయం ప్రకటిత మేధావి నా గురించి మాట్లాడుతున్నడు.. కేంద్రం చేసిన అభివృద్ధిపై గ్రామాల వారీగా వివరాలు వెల్లడిస్తుంటే అక్కసు వెళ్లగక్కు తున్నడు. స్వయం ప్రకటిత మేధావి ఎన్నడైనా కేసీఆర్ వద్దకు పోయి నిధులు తెచ్చాడా? ఇక్కడున్న ట్విట్టర్ టిల్లు అసలు పేరేందో తెలుసా కల్వకుంట్ల అజయ్ రావు. ఎన్టీఆర్ వద్దకు టిక్కెట్ కోసం పోయి కేసీఆర్ ఆయన కొడుకు పేరును కేటీఆర్ గా మార్చుకున్నడు.ఆయన కూడా నా మీద విమర్శలు చేస్తున్నడు.అన్నారు.

# హెచ్‌పీ బండ.... బాదుడు

**కారేపల్లి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** గిరిజన మండలాన్ని ఆసరాగా చేసుకుంటున్న భద్రాద్రి జిల్లా గ్యాస్ ఏజెన్సీలు విచ్చలవిడి దోపిడీలకు కంకణం కట్టుకున్నారు. దీనికి నిదర్శనమే గ్యాస్ డెలివరీ చేస్తున్న వ్యక్తులు అందిన కాడికి దండుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న కారేపల్లి మండలం గ్యాస్ (హెచ్ పీ) ఏజెన్సీలు శ్రీలక్ష్మి, తేజస్విని మాత్రం భద్రాద్రి జిల్లా ఇల్లందులో ఉన్నాయి. వీటికి అనుసంధానంగా ఉన్న కారేపల్లి మండల గిరిజన, అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుంటు అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు.

**ప్రతిరోజు రూ. వేళల్లో వసూళ్లు**

ప్రస్తుతం గ్యాస్ ఏజెన్సీలు వంట గ్యాస్ సిలిండర్ రూ.942 ప్రభుత్వ ధర నిర్ణయించింది. గ్యాస్ డెలివరీ చేస్తున్న వ్యక్తులు మాత్రం కారేపల్లి లో రూ.70, మండల పరిధిలోని తండాల్లో రూ. 100 నుండి రూ.110 అదనంగా వసూలు చేస్తున్నారు. మీరు వసూలు చేస్తున్న అదనపు రుసుము గ్యాస్ ఏజెన్సీ యజమానులకు తెలుసా..? లేదా..? గ్యాస్ డెలివరీ చేస్తున్న వ్యక్తులు సొంతగా వసూలు చేస్తున్నారా అన్నది తెలియాల్సి ఉంది.

**నిబంధనలు ఉల్లంగించి..**

గ్యాస్ డెలివరీ చేస్తున్న వ్యక్తులు గ్యాస్ నిబంధనలు చట్టం ఉల్లంగించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. పది కిలోమీటర్ల వరకు ఉచితంగా గ్యాస్ డెలివరీ చేయాలని నిబంధన ఉందని గ్యాస్ డెలివరీ చేస్తున్న వ్యక్తులే ఒప్పుకోవడం అదే విశేషం.



**అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేయాల్సిందే..**

గిరిజన మండలంలో ప్రజలను ఆసరాగా చేసుకుని ప్రతిరోజు వేల రూపాయలు వసూలు చేస్తున్న వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సింది. అంతేకాక చట్టం ఉల్లంగించి అదనపు వసూళ్లకు పాల్పడుతున్న గ్యాస్ ఏజెన్సీలు, గ్యాస్ డెలివరీ చేస్తున్న వ్యక్తులపై చట్టప్రకారం కేసు నమోదు చేసి మరల ఇటువంటి తప్పులు జరగకుండా చూడాల్సిన అధికార యంత్రాంగం.

**బహిరంగ వసూలు**

తేజస్విని గ్యాస్ డెలివరీ చేస్తున్న వ్యక్తులు మంగళవారం కారేపల్లిలో ఒక్కో సిలిండర్కు రూ.58 అదనంగా బహిరంగంగా వసూలు చేశారు. శ్రీ లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ డెలివరీ వ్యక్తులు మేకల తండ, దుబ్బ తండ లోని అమాయక గిరిజనుల వద్ద రూ.88 లు ఎక్కువగా వసూలు చేశారు.

**ప్రజలకు తెలియకనే వసూళ్లు**

ప్రధానంగా గ్యాస్ సిలిండర్ ఎంత పడుతుంది, ఎంత ఇవ్వాలి అని ప్రజలకు తెలియని విషయాన్ని ప్రధానంగా ఆసరా చేసుకుంటున్నారు. గ్యాస్ ఏజెన్సీలు, డెలివరీ చేస్తున్న వ్యక్తులు అందిన కాడికి, ఎంత అడిగితే అంత ఇస్తుండటంతో వసూళ్ల పర్వం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది.

**రోజుకు రూ. 5 వేల పైనే**

ప్రతిరోజు సుమారుగా ఐదు నుండి 6 బండ్లు గ్యాస్ లోడుతో మండలంలో తిరుగుతున్నాయి. ఒక్కో బండ్లో సుమారుగా 50 నుండి 60 సిలిండర్లు సరఫరా జరుగుతున్నాయి. ఒక్కో బండికి సుమారుగా రూ. 5 వేల పైన అదనపు వసూలు చేస్తున్నట్లు బహిరంగంగా చర్చ జరుగుతుంది.

**కేవైసీ, ఆధార్ కోసం మీరు వెళ్ళాలి**

గ్యాస్ డెలివరీ చేస్తున్న వ్యక్తులను ప్రజలు కేవైసీ చేయాలి, ఆధార్ కార్డు లింక్ చేయాలని కోరుతుంటే గ్యాస్ డెలివరీ చేసే వారు నిర్లక్ష్యపు సమాధానాలు చెప్తుండడం విశేషం. మీకు గ్యాస్ కావాలి అంటే మీరు ఇల్లందు ఆఫీసుకు వెళ్లాలని అమాయక ప్రజలకు ఆర్డర్లు వేస్తున్నారు. నిర్లక్ష్యపు సమాధానాలు, అదనపు వసూళ్లపై అధికారులు దృష్టి సారించాలి.

**దగ్గరలో ఉన్న ఏజెన్సీ నయం: ప్రజలు**

భద్రాద్రి జిల్లా హెచ్ పీ గ్యాస్ ఏజెన్సీ డెలివరీ చేస్తున్న వ్యక్తుల నిర్లక్ష్యపు సమాధానాలతో ప్రజలు విసిగిపోతున్నారు. మీరు చెప్పే సమాధానాలు, మీరు చేస్తున్న గ్యాస్ డెలివరీలు కంటే ఖమ్మం జిల్లా, తాళ్ల గూడెం సమీపంలో ఉన్న ఇండియన్ గ్యాస్ నయమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు అనుమానాల కోసమే మేడిగడ్డ ప్రమాణం

- మేడిగడ్డ ఆగమైందని అన్నారం సుందిళ్లలో సున్నా అయిపోయాయి
- కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్‌కు వాటా లేకుంటే మౌనంగా ఉండడం ఎందుకు
- ఏనుగు పోయి తోక మిగిలిన కథలాగా కృష్ణానది జలాలు సమస్య
- లక్ష కోట్ల కుంభకోణం జరిగిందని గుర్తించాం
- కేసిఆర్ సత్య హరిచంద్రుడిలా మాట్లాడడం విడ్డూరం
- దోపిడిని కప్పిపుచ్చుకోవడానికే నల్లగొండ సభ
- కెసిఆర్ అబద్దాలను నమ్మడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరు
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 నినాదం న్యూస్ :** కాళేశ్వరం ప్రాజెక్ట్ సందర్శనను పోలీసు నిర్బంధం తో ఆపిన రాహుల్ గాంధీ తో కలిసి ఆరోజు సందర్శించామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్పూర్ మండలంలోని అంబటిపల్లి వద్ద మేడిగడ్డ ప్రాజెక్టును రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు అధికార బృందంతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ..గత ప్రభుత్వం వారి లోపాలను బయట పడకుండా పోలిసు వారితో రాకపోకలు నిలిపారనీ ఆరోపించారు. డ్యాం సేఫ్టీ అధికారుల సూచనలతో మా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత విజిలెన్స్ ఎంక్వైరీ జరిగింది. కాగ్, విజిలెన్స్ నివేదిక ద్వారా లక్ష కోట్ల కుంభకోణం జరిగినట్లు గుర్తించామని అన్నారు. బడ్జెట్ సమావేశాల లో కాళేశ్వరం ప్రాజెక్ట్ పై చర్చ చేపడతాం అనుకున్నట్లు తెలిపారు. కానీ ప్రజాల ముందు అవినీతి పరునిగా తెలుస్తదని నేడు కృష్ణా జలాల పై నల్లగొండ లో కేసిఆర్ సభ పెట్టారని అన్నారు. నల్ల గొండ సభలో సత్య హరిచ్చంద్రుడు లాగా కేసిఆర్ మాట్లాడుతున్నారాని రేవంత్ రెడ్డి విమర్శించారు. సావు నోట్లో తల పెట్టిన అని లక్ష ఒక్క సారి అబద్ధం చెప్పారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రాజక్ట్ ల పై తీసుకువచ్చిన విధానాలు తిప్పి కొట్టాలంటే బిఆరెఎస్ నేతలు రాలేదన్నారు.%ఎ%కాళేశ్వరం పై అనుమానాలను నివృత్తి చేయడానికి మేదిగడ్డ కు రమ్మని ఆహ్వానించిన్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను ప్రజా కోర్టులో చర్చించుకుందాం అంటే కాలు విరిగిందనీ రాలేదని, కాలు విరిగితే ఎలా నల్ల గోండ సభకు వెళ్ళారని ప్రశ్నించారు. కాళేశ్వరం లో జరిగిన దోపిడీని కప్పి పుచ్చుకోవడానికి నేడు నల్ల గొండ సభ పెట్టారని అన్నారు. తప్పులకు పాల్పడే వారికి ఎలాంటి తప్పులు కనపడవని విమర్శించారు. మేడి గడ్డ, ఆగం అయ్యింది, అన్నారం సుందిల్ల సున్నం అయిపోయాయని అన్నారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అసెంబ్లీ లో తీర్మానం చేస్తే హరీశ్ రావు ఎలా మద్దతు ఇచ్చారని అన్నారు. తీర్మానం లో లోపాలు ఉంటే మీరు ఎందుకు రాలేదని అన్నారు. ప్రజలకు మేలు జరిగే విధానాలకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉద్యమ కారునివని ,10 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా చేసిన కేసీఆర్ శాసన సభ కు వస్థలేడాన్నారు. కాళేశ్వరం లో జరిగిన అవినీతి లో కేసిఆర్ కు వాట లేక పోతే ఎందుకు ఇంత వరకు కాళేశ్వరం ప్రాజెక్ట్ పై మాట్లాడలేదో చెప్పాలన్నారు. కాళేశ్వరం సమస్యను తప్పు దోవ పట్టించడానికి నేడు నల్లగొండ లో సభ ఎర్పాటు చేశారని తెలిపారు. ప్రతి పక్ష నాయకుని హొదాలో కేసీఆర్ ఒక్కరోజు అసెంబ్లీ లో మాట్లాడతా లేరని తెలిపారు. కెసిఆర్ అబద్ధాలను నమ్మడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన నిజాలను కళ్ళకి కట్టినట్టు చూపించడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. మీడియా ప్రతినిధులు నిజాన్ని ప్రజలకు చూపించాలని తెలిపారు. కెసిఆర్ ఇప్పటి కైన అసెంబ్లీ కి వచ్చి వారి సలహాలు,సూచనలు ఇవ్వాలన్నారు. కృష్ణా నది జలలో ఏనుగు పోయింది తోక మిగిలిందన్నారు. అన్ని పొరపాట్లకు కేసిఆర్ కారణం అని, నీళ్ళు నింపలేదు కాబట్టి మేడి గడ్డ బ్యారేజ్ ఇలా ఉందని, నీళ్ళు నింపితే ఎప్పుడు కుప్ప కూలిపోతుంది తెలియదన్నారు. కేసిఆర్ చేసిన తప్పిదాలను తెలంగాణ ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. కేసిఆర్ రేపు అసెంబ్లీకి కేసిఆర్ రావాలని, కాళేశ్వరం ప్రాజెక్ట్ పై , కృష్ణా నది జలాల పై సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. ఎంతో మంది గొప్ప వ్యక్తులు, నిరుద్యోగులు,చనిపోయిన కేసీఆర్ ఏనాడూ బయటికి రాలేదని, అవతారం మార్చి ఆడుకుంటున్నారని అన్నారు. వారితో పాటు రాష్ట్ర మంత్రులు దుద్దుల శ్రీధర్ బాబు ఉత్తంకుమార్ రెడ్డి బనసారి సీతక్క పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు, అధికార బృందం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ కరే, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కుటుంబం నుండి డాక్టరేట్

- ఆదేర్ల కరుణాకర్ రెడ్డి కి అరుదైన గుర్తింపు

**మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**

పాలమూరు విశ్వవిద్యాలయం లో గత దశాబ్ద కాలంగా అధ్యాపకుడిగా సేవలందిస్తున్న ఆదెర్ల కరుణాకర్ రెడ్డి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా (ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా) పెద్దకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన కృష్ణమ్మ - ప్రతాప్ రెడ్డి రైతు కుటుంభానికి చెందిన సంతానం . ఉస్మానియా యూనివర్సిటీ నుండి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ సి. మధుమతి పర్యవేక్షణలో కంప్యూటర్ సెల్ఫ్ ఎఫికసీ, కంప్యూటర్ యంక్సైటీ అండ్ ఆటిట్యూడ్ టు వర్డ్స్ ఈ-లెర్నింగ్ అమంగ్ బి. ఎడ్. స్టూడెంట్స్అనే అంశంపై పీహెచ్ డీ పూర్తి చేసి పట్టా పొందారు. కరుణాకర్ రెడ్డి పదవ తరగతి వరకు అమ్మమ్మ గారి గ్రామం రేమద్దులలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు, ఇంటర్మీడియట్ పెద్దకొత్తపల్లి లో, డిగ్రీ మహబూబ్ నగర్ లో, ఎం.ఎడ్. శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ అనంతపూర్ నుండి, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుండి యం. యస్సీ సైకాలజీ పూర్తి చేశారు. 2013 లో ఎడ్యుకేషన్ లో జాతీయ అర్హత పరీక్ష (నెట్) అర్హత సాధించారు. గతంలో విద్యార్థుల పోటీ పరీక్షల కోసం తెలుగు అకాడమీ మరియు నీల్ కమల్ పబ్లికేషన్స్ ద్వారా రెండు పుస్తకాలు వ్రాసి పలువురి మన్ననలు పొందారు. సుమారుగా పది




జాతీయ - అంతర్జాతయ స్థాయి సేమినార్లలో పాల్గొని పరిశోధనా పత్రాలు సమర్పించి పలువురి ప్రశంసలు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వివిధ ఎంట్రన్స్ పరీక్షలకి గత దశాబ్ద కాలంగా అబ్జర్వర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఎల్. బి. లక్ష్మీకాంత్ రాథోడ్ , రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిండి పవన్ కుమార్ , ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ టు వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి , విద్యా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బషీర్ అహ్మద్ మరియు అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఎల్.బి. లక్ష్మీకాంత్ రాథోడ్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం పరిశోధనలకు సంపూర్ణ సహకారం అందిస్తుందని, ఉన్నత విద్యావంతుల సేవలు సమాజానికి అవసరమని అన్నారు. నిరుపేద వ్యవసాయ నేపథ్య కుటుంబం నుండి అంచలంచెలుగా ఎదిగి విశ్వవిద్యాలయ ఆచార్యులుగా సేవలందిస్తూ, పాలమూరు రెడ్డి సేవా సమితి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ డాక్టరేట్ సాధించిన కరుణాకర్ రెడ్డి ని ఆ సంఘం నాయకులు డాక్టర్ ఏ. జి. రమేష్ రెడ్డి, డాక్టర్ రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లెక్చరర్స్ శివప్రసాద్, విశ్వేశ్వర్ , రామకృష్ణ అభినందించారు.

# కొత్తకోట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**జిల్లా ఎస్పీ కే రక్షితమూర్తి**

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**

వనపర్తి జిల్లాలోని కొత్తకోట పోలీస్ స్టేషన్ మంగళవారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనకి చేశారు కొత్తకోట పిఎస్ నందుగల పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి పురోగతిపై సంబంధిత ఎస్సై శ్రీ మంజునాథ్ రెడ్డి ని అడిగి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ల వారీగా యు ఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్దీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు, క్రైమ్ అగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సి ఆర్. పిసి, తదితర కేసులను, మిసింగ్ కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని త్వరితగతిన కనుగొనేలా చేయాలని ఆదేశించారు. అరెస్టులు, చార్జ్ షీట్లు, సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా చూసుకోవాలని వాటికి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అన్నీ ఆధారాలు సేకరించి చార్జిషీట్ ఫైల్ చేయాలన్నారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను సిసి టిఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన వారిని



పట్టుకొనుటలో నిబద్ధత చూపించాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు. బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలకు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు హైవే రహదారులపై వాహనాల తనిఖీలు చేస్తూ ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వాహన తనిఖీలు చేపట్టి ఎం.వి.చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోన్ యాప్ ల మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యం చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట, అక్రమ మద్యం రవాణాపై ముందస్తు సమాచారం సేకరించి వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా విక్రయించే వారిపై ఎన్ డి పి ఎస్ కేసులు నమోదు చేయాలన్నారు. ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించాలి పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన తేజ విద్యాలయ విద్యార్థి

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**



జాతీయస్థాయి ప్రవేశాల కొరకై జరిగిన జేఈఈ మెయిన్స్ ఫలితాలను సోమవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. ఈ ఫలితాలలో తేజ విద్యాలయలో 2021-22 పదవ తరగతి చదివిన ఉస్తెల ప్రశాంత్ రెడ్డి 99.41 పర్సెంటైల్ సాధించాడు. హుజూర్ నగర్ మండలం అమరవరం గ్రామానికి చెందిన ప్రశాంత్ రెడ్డి తల్లిదండ్రులది వ్యవసాయ కుటుంబ నేపథ్యం. 4వ తరగతి నుంచి 10వ తరగతి కోదాడ తేజ విద్యాలయ పాఠశాల నందు పూర్తి చేశాడు .పాఠశాల స్థాయిలో కేంద్ర క్రీడలు మరియు యువ మంత్రిత్వ శాఖ 2021 లో నిర్వహించిన ఫిట్ ఇండియా క్విజ్ లో రాష్ట్రస్థాయి విజేతగా నిలిచాడు. మెయిన్స్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ రమా సోమిరెడ్డి అభినందనలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్డ్ ఫలితాలలో మా పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ దేశంలో ఉన్నా ఐఐటి కళాశాలలో అడ్మిషన్ పొందుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు.

## ఛలో నల్లగొండ సభకు భారీగా తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**

కృష్ణా జలాల పరిరక్షణ కోసం నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో మంగళవారం నిర్వహించిన ఛలో నల్లగొండ బహిరంగ సభకు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి 10,000 మందికి పైగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపు గ్రౌండ్ నుంచి 65 లారీలు, 70 డీసీఎంలు, 100 కార్లు, 20 ట్రాక్టర్లు, 700 బైక్లతో బీఆర్ఎస్ శ్రేణులు తీసిన భారీ ర్యాలీని మిర్యాలగూడ నియోజకవర్గ సమన్వయకర్త, పటాన్ చెరు బీఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి, టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారీ, బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కాగా, నల్లగొండ పట్టణ శివారులో నార్కట్‌పల్లి-అద్దంకి హైవేకు అనుకుని మర్రిగూడ బైపాస్‌లో విశాలమైన స్థలంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ సభకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు, రైతులు భారీగా తరలివచ్చారు. నల్లగొండతోపాటు ఇతర జిల్లాల నుంచి కూడా ప్రజలు తరలిరానుండటంతో సభా ప్రాంగణానికి నలువైపులా జనం చేరుకునేలా జాగ్రత్తలు తీసుకున్నారు. వాహనాల పార్కింగ్ కోసం అన్ని వైపులా ప్రత్యేక స్థలాలను సిద్ధం చేశారు. మరోవైపు సభకు పోలీసు శాఖ 500 మంది సిబ్బందితో బందోబస్తు చేపట్టింది. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పునాటి లక్ష్మీనారాయణ, పత్తిపాటి నవాబ్, కందగట్ల అశోక్, కుప్పాల సుబ్బారావు, సాధినేని శ్రీనివాస్, ఘంట శ్రవణ్ రెడ్డి, సందేశి అంజన్ రాజు, తిరుమలగిరి వజ్రం, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## .జేఈఈ మెయిన్ 2024 ఫలితాల్లో కేఎల్ఎన్ విద్యార్థుల ప్రతిభ

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**





నేడు విడుదలైన జెఈఈ మెయిన్స్2024 ఫలితాలలో పట్టణానికి చెందిన కేఎల్ఎన్ విద్యార్థులు అత్యధిక మార్కులతో ఆధిక్యత సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, డైరెక్టర్ హనుమంత రెడ్డిలు మాట్లాడుతూ కోట నవ్య (240310162698)93.2 చెన్న పవన్ కుమార్ (240310180101)92.3 శాతం మార్కులు సాధించారని, ఇంకా 90 శాతం పైన 10 మంది అడ్వాన్స్ సెలెక్ట్ అయ్యే వారు 30 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

## వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
పెండింగ్ పడిన వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని మెడికల్ అండ్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ నాయకులు కటుకూరి నరేందర్, అంకం కిషోర్, బిట్ల రమణ, గురుకుంట్ల కిరణ్, లు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈనెల 16న తలపెట్టనున్న సమ్మెకు అనుమతి కోరుతూ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ తిరుపతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, శానిటేషన్ సిబ్బందికి గత మూడు నెలలుగా వేతనాలు సకాలంలో అందడం లేదని, ఈపీఎఫ్, ఈఎస్ఐ లను ఏజెన్సీలు కట్టకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ట్రేడ్ యూనియన్ నాయకత్వం పిలుపుమేరకు ఈనెల 16న సమ్మె బాట పట్టనున్నట్లు వారు తెలిపారు. సమ్మెకు మద్దతు పలికేందుకు తమకు అవకాశం కల్పించాలని ఆసుపత్రి సూపరిండెంట్ కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో కే రాజేష్, పుల్ల సతీష్, పాల శంకర్, ఆరెపల్లి శశి తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
గణపురం మండలంలోని మైలారం,గాంధీ నగర్, కర్కపల్లి, లక్ష్మారెడ్డి పల్లి గ్రామాలను అనుసంధానం చేసుకొని కొత్తగా మీ సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తహసీల్దార్ మురళీధర్ రావు కి ధర్మ సమాజ్ పార్టీ తరుపున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణపురం మండల ధర్మ సమాజ్ పార్టీ సభ్యుడు కోగిల జితేందర్ మాట్లాడుతూ .. నాలుగు గ్రామాల ప్రజలు విద్యార్థులు ,రైతులు ,రెవిన్యూ అవసరాల దృష్ట్యా ,మీసేవ కేంద్రాలు అందించేఅన్ని సర్వీసులను ఉపయోగించుకోవాలంటే గత కొన్ని సంవత్సరాల నుండి మండల కేంద్రాల్లో ఉన్న మీ సేవా కేంద్రాలకు వెళ్లడానికి దూరం వెళ్లవలసి వస్తుందని తెలిపారు. గ్రామాల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నాలుగు గ్రామాలను మీసేవ కేంద్రంను ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు..ఈ కార్యక్రమం లో కుర్ర స్వామి జిల్లా సోషల్ మీడియా బాధ్యులు పొనగంటి సతీష్ , మార్క వినయ్ గౌడ్ పాల్గొన్నారు

# రైతు వ్యతిరేకి..ప్రధాని నరేంద్ర మోడీ

- సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వర్ రావు
- వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



**తొర్రూరు, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
దేశ రాజధాని ఢిల్లీలో రైతుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్న దేశ ప్రధాని మోడీ తన రైతు వ్యతిరేకి స్వభావాన్ని బయట పెట్టుకున్నాడని సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు లు ఆరోపించారు. రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక డివిజన్ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి, ఆర్టీసీ బస్టాండ్ వద్ద తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరన్న అధ్యక్షత వహించగా విశ్వేశ్వరరావు, రవి, అశోక్, సాయిలు మాట్లాడుతూ గత రైతు ఉద్యమ సమయంలో దేశ ప్రధాని రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని నిరసనగా ఢిల్లీకి తరలివస్తున్న రైతులను అడ్డుకోవడం సరికాదన్నారు.రోడ్డుమీద గుంతలు తవ్వటం, ఇనుప కంచెలు వేయటం, సిమెంటు నిర్మాణాలు చేపట్టటం దేశ రాజధాని సరిహద్దులు నేడు శత్రు దేశ సరిహద్దుల వలె మార్చారని ఆరోపించారు. రైతు నాయకుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని,రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి ని భర్తరఫ్ చేయాలని, మంత్రి కొడుకును అరెస్టు చేయాలని తదితర డిమాండ్లపై సంయుక్త కిసాన్ మోర్చా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాన్ని మద్దతుగా మంగళవారం తొర్రూరులో రైతు ర్యాలీ నిర్వహించడం జరిగింది. మోడీ సర్కార్ రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఉత్తరాది రాష్ట్రాల రైతులకు కల్పిస్తున్న అవరోధాలను ఆటంకాలను వెంటనే ఉపసంహరించుకోకపోతే ఈ ఉద్యమం తీవ్ర రూపం దాల్చి గతంలో మాదిరిగా దేశమంతా విస్తరిస్తుందని హెచ్చరించారు. ముందుగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ర్యాలీగా బయలుదేరిన రైతులు కూరగాయల మార్కెట్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు అక్కడి నుండి గెస్ట్ హౌస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓమ బిక్షపతి, ఎండి యాకూబ్, ఉడుగుల రాములు, జమ్ముల శ్రీనివాస్, ఉడుగుల లింగయ్య, సోమిరెడ్డి సగ్గం యాకయ్య, చిర్ర యాకయ్య, గణపురం లక్ష్మణ్, దర్గయ్య, సాయిమల్లు, గజ్జి యాకయ్య వెంకటేశ్వర్లు తొట్టె హరీష్, మంగళపల్లి మల్లయ్య, ఎల్లయ్య, యాదగిరి, గద్దల వెంకటయ్య, యాకూబ్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## సానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌పై నిర్లక్ష్యం

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రసూల్ పల్లి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. పారిశుద్యాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నెల 7 నుండి సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా స్పెషల్ ఆఫీసర్లు, మండల అధికారులు అంగన్వాడి కార్యకర్తలు, ఆశలు అందరూ పారిశుద్యాన్ని మెరుగుపరిచేందుకు స్పెషల్ డ్రైవ్ లో పాల్గొంటున్నారు. కానీ రసూల్ పల్లి గ్రామంలో మాత్రం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం కంటికి కానరాకుండా పోయింది. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం అసలు ఈ గ్రామంలో మొదలు పెట్టారో..లేదో.. అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ స్పెషల్ ఆఫీసర్, భీమదేవరపల్లి మండల ఎంపీడీవో భాస్కర్ గత రెండు రోజుల క్రితం బదిలీ అయ్యారు. ఇక అడిగేవారు, లేకుండా పోయారు. గ్రామంలో అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉంది. గ్రామపంచాయతీ కార్యాలయం మధ్యాహ్నం అయ్యిందంటే చాలు, నిత్యం మూసే ఉంటుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా చెత్తా చెదారంతో వీధులన్నీ అధ్వానంగా తయారయ్యాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగు కాలువలు స్తంభించిపోయాయి. మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి ఉంది. కొన్ని వీధుల్లో డ్రైనేజీ లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో సిబ్బంది కొరత, నిధుల కొరత ఉండటంటూ



అధికారులు పారిశుద్యాన్ని పట్టించుకోవడం లేదంటూ పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకపక్క జిల్లా కలెక్టర్ స్పెషల్ డ్రైవ్ పై ప్రత్యేక ఫోకస్ పెట్టినప్పటికీ, మారుమూల గ్రామాల్లో మాత్రం స్పెషల్ డ్రైవ్ ను అభాసుపాలు చేస్తున్నారు. మురుగునీరు ఇంటిముందు పారడంతో, నిత్యం అవస్థలు ఎదుర్కొంటున్న పరిస్థితులు నెలకొన్నాయి. పేరుకే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో దానిని అమలు చేయకపోవడంతో గ్రామస్తులు మండిపడుతున్నారు.

# ఈ నెల 16న గ్రామీణ భారత్‌బంద్‌లో పాల్గొంటాం

- జిల్లా కలెక్టర్ కు ఏఐటీయూసి సమ్మె నోటీస్

**జగిత్యాల, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
ఈనెల 16 న దేశ వ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె , గ్రామీణ భారత్ బంధులో మేము సైతం పాల్గొంటామని గిడ్డంగుల హమాలి లేబర్ కాంట్రాక్ట్స్ సహకార సంఘం సభ్యుల పక్షాన ఏ ఐ టీ యూ సి నాయకులు మంగళవారం కలెక్టరేట్ ఏ ఓ కు సమ్మె నోటీస్ అందజేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు, ప్రజా, కార్మిక,రైతు కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జయింట్ ప్లాట్ఫర్మ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ల ,కార్మిక, వివిధ రకాల ఉద్యోగ సంఘాలు అఖిల భారత స్థాయిలో కార్మిక సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంధు పాటించాలని పిలుపునిచ్చాయని ఏ ఐటీయూసీ నాయకులు శ్రీగాధ దేవదాసు, వెన్న మహేష్ లు తెలిపారు. అందుకు గిడ్డంగుల సంస్థ కార్మికులు సైతం సమ్మెలో



పాల్గొంటున్నారని అధ్యక్షులు జాడి తిరుపతి, దుర్గయ్య, శ్రీనివాస్ లు ఏ ఓ కు ఇచ్చిన సమ్మె నోటీసులో పేర్కొన్నారు.

# రౌతు మనోహర్ మూడవ వర్ధంతి ఘనంగా నిర్వహించిన నేదునూరి



**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 13 (నినాదం న్యూస్):**
హనుమకొండ జిల్లా పరకాల ప్రాంతంలో వివిధ ప్రజల నాయకుడిగా రౌతు మనోహర్ 60 సంవత్సరాలు దళిత కమ్యూనిస్టు ఉద్యమంలో నిర్విరామ కృషిచేసి అనేక ప్రజా పోరాటాలు నిర్మించి, దళిత బహుజనులకి కష్టజీవులకి పెద్దదిక్కుగా ఉండి, అనేక పోరాటాలు నిర్వహించి, విజయాలను సాధించినారని, హనుమకొండ జిల్లా సి పి ఐ సమితి సభ్యులు, బీసీ హక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి పేర్కొన్నారు. రౌతు మనోహర్ మూడవ వర్ధంతి పరకాల పట్టణంలో మంగళవారం ఘనంగా నివాళులు అర్పించి పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న ధీరుదతుడు అనంతరం భూ పోరాటాలలో వ్యవసాయ కార్మికుల వేతనాల పెంపులు అనేక పోరాటాలు చేసి, పోలీస్ స్టేషన్లో కేసులు ఎదుర్కొని, మొక్కవోని ధైర్యంతో భూమి పంపకంలో, కూలి పెంపకంలో, పాల్గొన్న నికరశైన కమ్యూనిస్టు నాయకుడు. అనంతరం జరిగిన పరిణామ క్రమంలో సిపిఎం పార్టీలో చేరి విద్యార్థి, యువజన రంగాలను బలోపేతం చేసి పార్టీ నిర్మాణానికి నిరంతరం కృషి చేసిన త్యాగధనుడు మనోహర్. బంధు గణం ప్రజాప్రతినిధులుగా ఉన్నప్పటికీ వారి ప్రభావానికి లోన్ కాకుండా కష్టజీవుల పార్టీ అయినా కమ్యూనిస్టు ఉగ్రములోనే కొనసాగడం ఆయనకు మాత్రమే సాధ్యమని, తన యొక్క కుమారులను సైతం విప్లవ బాటలో ప్రయాణించడానికి బోధపడిన మహానీయుడని, పది మందికి మాత్రమే మాటలు చెప్పి వారి కుటుంబాలు మాత్రం భిన్న బూర్జవా పార్టీలలో చేరే నేటి పరిస్థితులలో కుమారులని దళిత బహుజన కష్టజీవుల పక్షాన నిలబడడానికి చోదక శక్తిగా నిలిచిన వ్యక్తి మనోహరశక్తి. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా సమితి సభ్యులు దుగ్గిల తిరుపతి, రౌతు రమేష్, రౌతు శ్రీరామ్, రౌతు అజయ్ కుమార్, గడ్డం కళ్యాణి, మహేందర్, సిపిఐ నాయకులు పసరుగొండ మహేందర్, నరసింహారావు, కాలేశ్వరం, రిటైర్డ్ ఎల్ఐసి అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు?



కొమరం భీం ఆసిఫాబాద్ ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)

ఆసిఫాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్లో వర్గ విభేదాలు, తలెత్తినట్లు కనిపిస్తున్నది. మంగళవారం రోజున పార్లమెంటు టికెట్ ఆశిస్తున్న, ఆత్రం సుగుణ, స్థానిక డిసిసి అధ్యక్షుడైన కొక్కిరాల వీశ్వ ప్రసాద్ రావు ఇంటికి వచ్చిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వర్గ విభేదాలు స్పష్టమైనవి. ప్రెస్ మీట్ అనంతరం ఆత్రం సుగుణ, వాంకిడి మండల కాంగ్రెస్ నాయకులతో సమావేశడంతో విభేదాలు బహిర్గతమైనవి. గత అసెంబ్లీ ఎన్నికలలో, ఆసిఫాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయిన అజ్మీర శ్యామ్ నాయక్ ఒక వర్గంగా, మరోవైపు డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ వర్గంగా విడిపోయినట్లు స్పష్టమవుతున్నది. ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్, పార్లమెంటు టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఆదిలాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఆయా మండలాలలోని కాంగ్రెస్ నాయకులను రేఖ శ్యాం నాయక్ కలిసి సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. రేఖ శ్యాం నాయక్ కాంగ్రెస్ నాయకులతో అదిలాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఆయా నాయకులతో సమావేశాల నేపథ్యంలో, ఆత్రం సుగుణ ఆసిఫాబాద్ కేంద్రంలోని డి సి సి అధ్యక్షుడైన విశ్వ ప్రసాద్ ను మర్యాదగాపూర్వకంగా కలుసుకోవడం అనంతరం ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం అందులో డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ పాల్గొనడం వర్గ విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడంతో , కాంగ్రెస్ పార్టీ నుండి పోటి చేయడానికి చాలా మంది ఆశావాహులు,తమ తమ ప్రయత్నాలు ప్రారంభించారు.అసెంబ్లీఎన్నికలలో బి .ఆర్ .ఎస్ .టికెట్ రాక పోవడంతో , రేఖ నాయక్కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ నుండీ టికెట్ ఇవ్వలేదు.,అందుకు ప్రత్యామ్నాయంగా ,ఆసిఫాబాద్ నుండి ఆమె భర్తకు శ్యంనాయక్ కు టికెట్ కేటాయించారు. ఆసిఫాబాద్ నుండి పోటీ చేసి ఒడిపాయినప్పటీకిని ,ఆయన ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని,ప్రభుత్వ,ప్రైవేట్ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నారు.అదే విధంగా రేఖ నాయక్,సైతం అదిలాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ లోని అన్ని నియోజక వర్గాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాలలో తరుచుగా పాల్గొంటున్నారు. ఓ వైపు రేఖనాయక్, అదిలాబాద్ పార్లమెంట్ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తూవుంటే,ఆత్రం సుగుణ ,డి.సి.సి. అధ్యక్షున్ని కలిసి ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడంపై ఆసిఫాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ వర్గాలుగా విడిపోయిందని అనుకుంటున్నారు. అధి ష్టానం పార్ల మెంట్ టికెట్ ఖారారు చేయకముందే, ఆత్రం సుగుణ,రేఖనాయక్ లు టికెట్ తనకే వస్తుందని,ధీమాను వ్యక్తం చేస్తున్నారు. టికెట్ విషయంలో స్పష్టత రాకపోయనా,డి.సి.సి. అధ్యక్షుడు,ఆత్రం సుగుణ వైపు మొగ్గు చూపడంతో స్థానికంగా కాంగ్రెస్ శ్రేణు లు విస్తుపోతున్నాయి .బరిలో ఎవరు ఉంటారో తెలియదు,కానీ పోట పోటీగా ఆయా నియజకవర్గాల్లో సమావేశాలు నిర్విస్తున్నారు.

# జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సాయి భోజన్



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):**

భారత కోకిలగా ప్రసిద్ధి చెందిన స్వాతంత్ర సమరయోధురాలు,కవయిత్రి,భారతదేశ తొలి మహిళా గవర్నర్ సరోజినీ నాయుడు పుట్టినరోజు జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం సనాతనధర్మ బాయిజమ్మ సాయిభక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ట్రస్టు వ్యవస్థాపకుల సహకారంతో గర్భిణులకు,బాలింతలకు,రోగులకు,అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్,రాజేశ్వరి లు తెలిపారు.భారత మహిళగా ఎన్నో కీర్తి ప్రతిష్టలు సాధించిన సరోజిని నాయుడు స్మరణలో అన్నదానం చేయడం ఎంతో ఆనందం కలిగించిందని ట్రస్టు వ్యవస్థాపకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో త్రవిద్య,శ్రవిద్య,త్రయాక్షర్,బొద్దున సతీష్,దుర్గం మారుతి,ఇగురపు భాస్కర్,ఏనుగు హేమలత,షేక్ పర్వీన్,సయ్యద్ షాహిన్,సయ్యద్ అభిబ్ఉన్నిసా తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులు ప్రజలతో సన్నిహితంగా ఉండి మంచి పేరు తెచ్చుకోవాలి



**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 13 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరి ధిలోని వరంగల్ 40 వ డివిజన్ లోని పారిశుద్ధ కార్మికులు ప్రజలతో సన్నితముగా మెదలి పారిశుద్ధ పనులు చేపట్టి డివిజన్ కు మంచి పేరు తీసుకురావడానికి కృషి చేయాలని కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. మంగళవారం డివిజన్ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల హాజరు పట్టికను కార్పొరేటర్ పరిశీలించినారు.వేసుకొని పనులు చేపట్టని పారిశుద్ధ కార్మికులపై తరచుగా ఎటువంటి సమాచారం లేకుండా విధులకు గైర్ హాజర్ అయినా వారిపై తగిన చర్యలు తీసుకోవడానికి మున్సిపల్ అధికారులు నిర్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు. మీకు కేటాయించిన ప్రాంతాలలో రోడ్లను, మురుగు కాలువలను, శుభ్రపరచడం పిచ్చి మొక్కలను, తొలగించాలన్నారు. మురుగు కాలువల లో తీసిన చెత్త చెధరాన్ని ట్రాక్టర్ సిబ్బంది ఎత్తి ట్రాక్టర్ ద్వారా తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జవాన్లు ప్రశాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## 16న దేశవ్యాప్త భారత్ బంద్‌ను విజయవంతం చేయండి



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):**
కేంద్రంలో బిజెపి కార్పొరేట్ మత తత్వ విధానాలను ధిక్కరిస్తు ప్రతిఘటనకు పూనుకోవాలని,కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ఈనెల16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె,గ్రామీణ భారత్ బంద్ ను ప్రతిఒక్కరు విజయవంతం చేయాలని జాయింట్ ఫ్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఉద్యోగ సంఘాలు,అఖిలభారత ఫెడరేషన్ లు,సంయుక్త కిసాన్ మోర్చా అఖిల భారత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.బెల్లంపల్లి పట్టణంలోని కాంట చౌరస్తా వద్ద అఖిలభారత బంద్ వాల్ పోస్టర్లను మంగళవారం విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతు బిజెపి ప్రభుత్వం రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు.ప్రతి సంవత్సరం 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి విస్మరించిందని,నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరింది శ్రామికుల నిజవేతనాలు 20శాతం తగ్గిపోయాయని,ప్రపంచంలోని125దేశాల్లో ఆకలిలో భారత్ 11వ స్థానంలో ఉందని,మానవాభివృద్ధిలో 191దేశాల్లో ఇండియా 132వ స్థానంలో ఉందని,హ్యాపీనెస్ ఇండెక్స్ ప్రకారం సంతోష జీవన సూచి 2023 ప్రకారం150దేశాల్లో భారత్ 160స్థానంలో ఉందని,నరేంద్ర మోడీ విధానాల వలన కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్ట స్థాయికి చేరాయని వారు ఆరోపించారు.కార్మిక వర్గ ప్రజల ఐక్యత కాపాడి,ప్రజా సంపదను,సహజ వనరులను విదేశీ దోపిడీదారులకు దోచిపెట్టకుండా ప్రతిఘటన పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు చాంద్ పాషా,గుండా మాణిక్యం,మణి రాం సింగ్,రత్నం తిరుపతి,రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిజాలు చెప్పాల్సిన అవసరం తమపై ఉంది

**హైదరాబాద్,ఫిబ్రవరి13(నినాదం న్యూస్):**

తెలంగాణ నదీ జలాలపైన కేంద్రం పెత్తనానికి దాసోహమన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ చలో నల్లగొండ సభకు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో కేటీఆర్ తో పాటు సహచర ఎమ్మెల్యేలందరూ బహిరంగ సభకు ప్రత్యేక బస్సులో తరలారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే కాకుండా.. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు కూడా ఉన్నారు.

# మండల కేంద్రాలలో ఉన్న పాఠశాలలను 'తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా మార్చాలి!




**కొమరం భీం ఆసిఫాబాద్ ఫిబ్రవరి 13 ( నినాదం న్యూస్):**
ఉపాధ్యాయుల ప్రత్యేక టెట్ నిర్వహించడం ద్వారా కోర్టు కేసుల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపి ఉపాధ్యాయుల పదోన్నతులలో, ఉన్నటువంటి సంక్షేమాన్ని నివారించాలని, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, జంగయ్య అన్నారు మంగళవారం రోజున స్థానిక ఎస్ఎన్ గార్డెన్లో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న మూడు కరువు భత్యాలను మంజూరు చేయాలని ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు నష్టదాయకమైన సిపిఎస్ విధానాన్ని, ప్రభుత్వ హామీ మేరకు వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. సమగ్ర శిక్షణ, కేజీబీవీ, యు ఆర్ ఎస్, గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ, మైనారిటీ, బీసీ వెల్ఫేర్, ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, గెస్ట్ తదితర సిబ్బందికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తూ రెగ్యులరైజ్ చేయాలన్నారు. పాఠశాలల్లో ఉద్యోగుల నియామకం కోసం మెగా డీఎస్సీని నోటిఫికేషన్ వెయ్యాలని అన్నారు. పారిశుద్య నిర్వాహనకు సిబ్బందిని నియమించాలని కోరారు. మండల కేంద్రాలలో ప్రస్తుతం ఉన్నటువంటి పాఠశాలలను తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి అధ్యక్ష వహించిన ,జిల్లా అధ్యక్షురాలు,వైద్య శాంతి కుమారి మాట్లాడుతూ, ఆర్థిక సం" ముగియభోతున్నందున ఉపాధ్యాయలా పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించలని కొరారు. గురుకులాల్లో కేర్ టేకర్లను నియమించాలని అన్నారు. కే. జీ. బి. వి. ,సమగ్ర శిక్ష,ఉద్యోగులకు,బేసిక్ పే ఇవ్వలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీ. ఎస్. యు. టి. ఎఫ్., జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అమరులైన సంఘ నాయకులకు నివాళలర్పించారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హేమంత్ షిండే,నాయకులు రమేష్,మహిపాల్,నరేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతదేహంతో హాస్పిటల్ ముందు నిరసన






**జమ్మికుంట, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలోని శ్రీరామ హాస్పిటల్ ముందు వినవంక మండలం శ్రీరాముల పేట గ్రామానికి చెందిన జింగోని మానస మృతదేహంతో ఆ గ్రామస్తులు నిరసనకు దిగారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 12న వీణవంక మండలం శ్రీరాముల పేట గ్రామానికి చెందిన జింగోని మానస భర్త శ్రీకాంత్ గౌడ్ తన భార్యను డెలివరీ గురించి పట్టణంలోని శ్రీరామ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో అడ్మిట్ చేసినారు. ఈనెల13న రోజున డెలివరీ అయిన తర్వాత బ్లీడింగ్ ఆగకపోవడం వలన జమ్మికుంట నుండి హన్మకొండ హాస్పిటల్ కు శ్రీరామ హాస్పిటల్ యజమాన్యం వరంగల్ కు పంపించగా అక్కడ కూడా వారు హైదరాబాద్ తీసుకువెళ్లాల్సిందిగా డాక్టర్లు సూచించడంతో వారు హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మానస మృతి చెందిందని దీనికి శ్రీరామ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యమే కారణం అంటూ హాస్పటల్ ముందు మృతదేహంతో నిరసనకు దిగారు.

# సమ్మక్క-సారక్క జాతరకు పోటెత్తిన భక్తులు

## బంగారాన్ని తలపిస్తున్న బెల్లం ధరలు

**హైదరాబాద్,ఫిబ్రవరి13(నినాదం న్యూస్):**
సమ్మక్క సారక్క అనగానే బెల్లం(బంగారం) గుర్తుకు వస్తుంది. ప్రతి రెండేళ్ళకి ఒకసారి జరిగే ఈ వేడుకను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించుకుంటారు. బెల్లాన్ని అమ్మవారికి సమర్పిస్తారు. కోరిన కోరికలు తీరిన తరువాత నిలువెత్తు బంగారం సమర్పించడం అనవాయితీగా వస్తోంది. జాతర కంటే ముందే ఇరవై రోజులనుండి అమ్మవారికి బెల్లాన్ని సమర్పిస్తుంటారు. ఎప్పుడూ అందుబాటులో ఉండే బెల్లం ధర ఇప్పుడు పెరుగుతు వస్తుంది. మొన్నటి వరకు కిలో రూ.30 ఉండగా ఇప్పుడు రూ. 60కి చేరుకుంది. బెల్లం ధరలు మరింత పెరిగుతుందని వ్యాపారస్తులు చెబుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మేడారంతో పాటు అనుబంధ జాతరలకి వెళ్తుంటారు. ముందుగా ఇంటి వద్ద అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. ఆ తరువాత ఇంటి వద్దనే లేదంటే జాతరల వద్ద నిలువెత్తు బంగారాన్ని సమర్పిస్తారు. ఈ విధంగా సమర్పించిన బంగారాన్ని భక్తులకి పంపిణి చేస్తారు. చాలా మంది భక్తులు నిలువెత్తు బంగారాన్ని సమర్పిస్తారు. అయితే ఇదే సమయంలో బెల్లపు ధరలు పెరుగుతున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 80 ప్రాంతాలలో అనుబంధ జాతరలు జరుగుతుంటాయి. ఈ జాతరలో ఉండే బెల్లం షాపులతో పాటు ఇతర ప్రాంతాల వద్ద భక్తులు బారులు తీరుతున్నారు. ఒకేసారి కిలోకు రూ. 30 వరకు ధర పెరిగింది. భక్తులు ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చెయడంతో కొంత మంది వ్యాపారస్తులు నాణ్యత లోపించిన బంగారం కుడా భక్తులకి అందిస్తున్నారు. హెూల్ సెల్?గా కాస్తా తక్కువగా ఉన్నప్పటికీ రిటేల్?లో మాత్రం అధిక ధరకి అమ్ముతున్నారు. పల్లె, పట్నం అనే తేడా లేకుండా సమ్మక్క సారక్కని భక్తి భావంతో పూజిస్తారు. అమ్మవారి పూజ కోసం బెల్లాన్ని ప్రసాదంగా సమర్పిస్తారు. బెల్లం అని అనకుండా బంగారం అని పిలుస్తారు. మరో పది రోజుల పాటు జరుగనున్న జాతర కోసం ఇంకా ఎక్కువగానే బెల్లాన్ని వినియోగిస్తారు. దీంతో ఈ ముడు, నాలుగు రోజులలో బెల్లం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారస్తులు చెబుతున్నారు. అయితే భక్తులు ఇవన్నీ లెక్క జేయకుండా నిలువెత్తు బంగారాన్ని సమర్పించి తమ భక్తి భావాన్ని చాటుకుంటున్నారు.

# రాయితీ బియ్యం పట్టివేత



**సిర్పూర్, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్):**
కాగజ్ నగర్ టౌన్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తన సిబ్బంది తో కలసి కాగజ్ నగర్ లోని భట్పల్లి చౌక్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా, దాహేగాం వైపు నుండి వస్తున్న %ుూ0Ī%3200 నెంబరు గల బోలోరో వాహనం ను ఆపి తనికి చేశారు. అందులో సుమారు 25 క్వింటాల్ ల (%ూణుూ%) రాయితీ బియ్యం ఉన్నట్లు కనుగొన్నారు. కాగజ్ నగర్ కు చెందిన షైక్ ఆరిఫ్, కుక్క రాజేష్, దాహేగం మండలం లోని ఇట్యాల పరిసర ప్రాంతాలలో ప్రజల వద్ద నుండి తక్కువ ధరకు సేకరించి, మహారాష్ట లో ఎక్కువ ధరకు అమ్ముటకు వెళ్లుతున్నామని తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ వారిని మరియు 25 క్వింటాల్ ల (%ూణుూ%) రాయితీ బియ్యం, బోలోరో వాహనం ను పెద్ద మనసుల సమక్షం లో స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ లో అప్పగించగా, ఎస్ఐ అంజయ్య కేసు నమోదు చేశారు.

# కుర్చీలో కేసీఆర్ ఫొటో పెట్టి కాంగ్రెస్ నేతల వినూత్న నిరసన

**నల్లగొండ,ఫిబ్రవరి13(నినాదం న్యూస్):**
భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మోసపూరితంగా వ్యవహరించారని నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతలు విమర్శించారు. కృష్ణా నది ప్రాజెక్టుల వ్యవహారంపై పట్టణంలో నేడు భారాస సభ నేపథ్యంలో క్లాక్‌టవర్ సెంటర్ వద్ద అధికార పార్టీ నాయకులు వినూత్న నిరసన తెలిపారు. కేసీఆర్ చిత్రపటాన్ని కుర్చీలో పెట్టి ఆందోళన చేపట్టారు. 2014, 2019 ఎన్నికల ప్రచారానికి వచ్చిన భారాస అధినేత.. 'నల్గొండ జిల్లాలోని తాగు, సాగునీటి ప్రాజెక్టులను కుర్చీ వేసుకుని కూర్చొని మరీ పూర్తి చేస్తా'మన్నారంటూ సంబంధిత వీడియోను ఎల్‌ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శించారు. ఏపీ అసెంబ్లీలో కేసీఆర్‌ను సీఎం జగన్ పొగిడిన వీడియోనూ ప్రసారం చేశారు. డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి ప్రాజెక్టులను కేసీఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. 90 శాతం పూర్తయిన వాటిని కూడా పట్టించుకోకపోవడంతో సాగు, తాగునీటి ఎద్దడి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్గొండ ప్రజలకు క్షమాపణ చెప్పాకే ఆయన అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఫలించిన ఎమ్మెల్సీ కవిత చొరవ అవిశ్వాస తీర్మానంపై వెనక్కి తగ్గిన కౌన్సిలర్లు

**జగిత్యాల,ఫిబ్రవరి13(నినాదం న్యూస్):**
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన జగిత్యాల కౌన్సిలర్లు మంగళవారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. వైస్ చైర్మన్‌పై కౌన్సిలర్లు అవి శ్వాస తీర్మానం పెట్టిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ నేతృత్వంలో కౌన్సిలర్లు ఎమ్మెల్సీ కవితతో కీలక మంతనాలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ..పార్టీ అందరికీ అవకాశాలు ఇచ్చిందని, భవిష్యత్తులోనూ సమానావకాశాలు కల్పిస్తుందని తెలిపారు. రానున్న కాలంలో పార్టీ మరింత బలోపేతమై ప్రజల ఆశీర్వాదాన్ని సంపాదిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని స్పష్టం చేశారు. అధికార పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలపై గట్టిగా పోరాటం చేయాల్సిన ఈ తరుణంలో అందరూ కలిసికట్టుగా ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కాబట్టి అవిశ్వాస తీర్మానంపై పునరాలోచన చేయాలని సూచించారు. దాంతో ఎమ్మెల్సీ కవిత సూచన మేరకు అవిశ్వాస తీర్మానంపై వెనక్కి తగ్గాలని కౌన్సిలర్లు అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నారు. బుధవారం అవిశ్వాస తీర్మానంపై జరగబోయే ఓటింగ్‌లో పాల్గొనబోమని కౌన్సిలర్లు ప్రకటించారు.

# ఛలో నల్గొండ సభ.. పిడికెడు మందికోసం కాదూ.. తెలంగాణ అందరి కోసం...








- ఛలో నల్గొండ ... రాజకీయ సభ కాదు... ఉద్యమ సభ.
- ఓట్ల కోసం నంగనాచి కబుర్లు చెప్పే సన్నాసులు వస్తున్నారు.. జాగ్రత్త
- గతంలో తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడాం.. ఇప్పుడు నీళ్ళకోసం కొట్లాడుతున్నాం
- ప్రజల దీవెనతో 10 ఏళ్ళు పాలించినాం.. ఏనాడూ కూడా నీళ్ల సమస్య రాలేదు
- ఒక పిలుపుకే కార్యకర్తలు పులుల్లా వచ్చారు
- బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 13 (వినోదం న్యూస్):** కృష్ణా నీళ్లు మన హక్కు... నీళ్ళు లేకపోతే బతుకులే లేవు
కొంతమంది సన్నాసులు.. మన సభను వాళ్ళకు వ్యతిరేకంగా భావిస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించారు. కృష్ణాజిల్లా పరిరక్షణ కోసం టిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఏర్పాటుచేసిన చలో నల్గొండ బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కృష్ణా బోర్డ్ విషయం కొందరికేమో రాజకీయం...కానీ ఇది రాజకీయ సభ కాదు..ఇప్పట్లో ఏ ఎన్నికలు లేవు..కృష్ణా నీళ్లపైన మన హక్కు అనేది జీవన్మరణ సమస్య..పక్షి లాగా తిరిగి నీళ్లపై పోరాటం చేసిన..విడమర్చి చెప్పానని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సుమారు లక్షన్నర మంది ఫ్లోరైడ్ బారిన పడి గోస పడ్డారని, ఫ్లోరైడ్ బాధితులను ఢిల్లీ తీసుకుపోయి అడిగిన ఎవ్వరు సప్పిడి చేయలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత భగీరథ నీటితో ఫ్లోరైడ్ రూపుమాపిన చరిత్ర తమ ప్రభుత్వానిదన్నారు. కొద్దీ మంది సన్నాసులు తెలివి లేక వాళ్లకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నామని అనుకుంటున్నారని,కృష్ణా బోర్డ్ విషయం కొందరికేమో రాజకీయం...

**ఇది రాజకీయ సభ కాదు..**

కృష్ణా నీళ్లపైన మన హక్కు అనేది జీవన్మరణ సమస్య..పక్షి లాగా తిరిగి నీళ్లపై పోరాటం చేసిన..విడమర్చి చేర్పిన..లక్షన్నర మంది ఫ్లోరైడ్ బారిన పడి గోస పడ్డారు.. ఫ్లోరైడ్ బాధితులను ఢిల్లీ తీసుకుపోయి అడిగినా ఎవరూ సప్పిడి చేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత భగీరథ నీటితో ఫ్లోరైడ్ ను సమూలంగా రూపుమాపామన్నారు. కొద్దిమంది సన్నాసులు తెలివి లేక వాళ్లకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నాం అనుకుంటున్నారు... ఓట్లప్పుడు మాత్రమే అందరూ వస్తారు. జరుగుతున్న చరిత్ర ఏందో తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలన్నారు. కేంద్రానికి , బ్రిజేష్ ట్రిబ్యునల్ కి స్వార్థ శక్తులకు , మన నిళ్ళు దోచుకునోని పోదాం అనుకున్న వారికి హెచ్చరిక ఈ సభ...అని సభాముఖంగా ప్రకటించారు. నాడు తెలంగాణ ఉద్యమం విజయవంతం చేసిన.. స్వరాష్ట్రం లో అద్భుతమైన పాలన చేసిన... ఏది తక్కువ చేయలేదు.. అందరికి అన్ని చేసిన... నల్గొండ లో లక్షల టన్నుల పంటలు పండించేలా నీళ్లు అందించిన..
దేనికైనా దమ్ము కావాలి.. చేయాలి అనే తపన ఉండాలి... ఆ నాడు తెలంగాణ కోసం కొట్లాడిన... ఆ రోజు నేనే పాట రాసిన పక్కన కృష్ణమ్మ వున్నా ఫలితం లేకపోయాయే అని కృష్ణా జలాల కోసం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును నిర్మించిన. రెడి గా ఉన్నది. ఇప్పుడు నీళ్లు రావాలన్నారు. కె ఆర్ ఎం బి విషయం లో కేవలం ఒక్క ఏడాది కోసం అడ్జెస్ట్ కాండీ అంటే ఒక్క సంవత్సరం అడ్జెస్ట్ అయ్యామని ఆ తర్వాత వందల లేఖలు రాసినా కేంద్రం నుండి స్పందన లేదు.
సుప్రీం కోర్టు కిపోయిన అయిన ఇయ్యలే. ట్రిబ్యునల్ ఏర్పాటు చేయలేదు..కేస్ విత్ డ్ర చేసుకుంటే ట్రిబ్యునల్ వేస్తాం అన్నారు. కానీ వెయ్యలేదు .మా ఒత్తిడికి తలొగ్గి మొన్న ట్రిబ్యునల్ వేసినరు. ట్రిబ్యునల్ ముందుకు పోయి గట్టిన కొట్లాడలి. మా వాట ఇంత రావాలి అని కొట్లాడలి. అది మొగోడు చేయాల్సిన పని. కాంగ్రెసోళ్లు చేసే పని కాదని విమర్శించారు. పాలిచ్చే బర్రెను అమ్మి దున్నపోతు ను తెచ్చుకున్నారు. అన్ని ప్రాజెక్టులను కలిపి కృష్ణా బోర్డ్ కు కాంగ్రెస్ అప్పజెప్పారు కాంగ్రెస్ వాళు ఉమ్మడి రాష్ట్రాము వున్నపుడే బాగుండే అని ఉత్తమ్ కుమార్ అన్నాడు. మరి శ్రీకాంతాచారి అమరత్వం దేనికి జరిగింది.ఇంత అవహేళన మాటలు ఎలా మాట్లాడుతావ్ ఉత్తమ్. జాగ్రత్త. గత మూడు రోజులుగా జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో హరీశ్ రావు గర్జించారు. నిలబెట్టి గట్టిన అడిగారు. బడ్జెట్ పక్కకు పెట్టి ఇతర అంశాలపై చర్చించిన సంఘటన చరిత్ర లోనే మొట్టమొదటి సారి అని అన్నారు. నా కట్టే కాలెంత వరకు పోరాటం చేస్తా. చలో నల్గొండ సభ పిలుపునివ్వగానే ఆగం ఆగం అయి అసెంబ్లీ లో తీర్మానం పెట్టారు. అది కూడా తెలివితక్కువ తీర్మానం.వాళ్లకు పదవులు కావాలి.. ఫైరవి లు కావాలి.. ప్రజల బాగోగులు వారీకి పట్టవన్నారు.కాంగ్రెస్ అంటేనే ఫైరవిలు.పిడికిలి బిగించాలి.కేంద్రాన్ని నిలాదియాలి.పులుల్లాగా కొట్లాట చేయాలి...అందరం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటన్న మంచి పని చేయడం లేదు.ప్రజల హక్కుల గాలికి వదిలి దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారు.అధికారం శాశ్వతం కాదు. తెలంగాణ హక్కులు శాశ్వతం.మన పోరాటం కొనసాగుతుంది. .24 గంటల కరంట్ ఇచ్చినం..రైతులు బాగు పడ్డారు..కేసీఆర్ ప్రభుత్వం పోగానే కటుక్కన కరంట్ బంద్ అయింది. అసెంబ్లీలో జనరేటర్ పెట్టి సమావేశాలు నిర్వహించారు.దద్దమ్మల రాజ్యం ఉంటే అట్లనే ఉంటది.ఏమైందిరా బిడ్డ అని అందరూ అడగాలి.దామరచర్ల లో యాదాద్రి పవర్ ప్లాంట్ పనులు80% పనులు అయినవి..మిగితా పనులు పూర్తి అయితే 4 వెల మెగావాట్ల కరంట్ వస్తది.ప్రజలను కరంట్, నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని నిలదిస్తామన్నారు.ప్రజలు మాకు మిమ్ములను నిలదీయ్యండి అని ప్రతిపక్ష పాత్ర ఇచ్చారు.కాంగ్రెస్ వాళ్లకు నడపరాక చేతకాక మంది మీద పడుతున్నారు.మాకు చేతనైనంత పని చేసినం.రైతు బంధు ఇవ్వలేక చేతులెత్తేశారు.

**రైతలను చెప్పుతో కొడతాం అంటారా.**

**ఎన్ని గుండెలురా మీకు.. సన్నాసుల్లారా**

చెప్పులు అన్నదాతలకు కూడా ఉంటాయి.వాళ్ళు కొడితే 32 పళ్ళు ఉడిపోతాయ్. బిడ్డ జాగ్రత్త అని హెచ్చరించారు. కేసీఆర్‌ను సభకు రాకుండా అడ్డుకునే మొగోల్లారా మీరు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ నే అడ్డుకుంటావా. సంపుతవా దా. టచ్ చెయ్ చూద్దాం. బ్రతుకుతావా... పాలమూరు ఎత్తిపోతల మీద వులుకు లేదు.ఇంత లోనే అన్ని మాయం చేశారు. బలాదూర్ గా తిరుగుతారా. బిడ్డ ఊరుకోమ్... గోదావరి నీళ్లు పోసి రైతులకు ఇవ్వాలి . కానీ మెడిగడ్డకు పోతాం. బిడ్డా మీ చరిత్ర అంతా చెపుతాం. ఎం పీకుతారు అక్కడ. కేసీఆర్ ను బ%శీ%ధనం చేయడానికే కాంగ్రెస్ వాళ్ళ పని. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే ఆట బొమ్మ కాదు. ఓ రెండు పిల్లర్లు కుంగినయ్. ఏదన్నా పోతే సదరాలి. సక్కగా చేసి నీళ్లు ఇవ్వాలి.అధికారం శాశ్వతము కాదు..మల్ల మేము అధికారంలోకి వస్తాం. అహంకారం ఎక్కువైంది కాంగ్రెస్ వాళ్లకు. నన్ను అడిగితే చెప్పుతా కదా..కృష్ణా బోర్డ్ విషయంలో అన్ని చెపుతాం కదా.అసెంబ్లీలో తీర్మానం చేస్తే అయిపొదు.
న్యాయమైన వాట తేలే వరకు ఎప్పటికప్పుడు పోరాటం చేయాలి. అప్రమత్తంగా ఉండాలి.రాజకీయ సభ కాదు ఇది. ఎన్నికలు ఏవి లేవు .నేను వచ్చింది కూడా రాజకీయం కోసం కాదు.చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన వ్యక్తిని.నిను మీ బిడ్డను.తెలంగాణ కు చిన్న బాధ అయిన ఊరుకొను.మోటర్లకు మీటర్లు పెట్టలే అని మోడీ ఒత్తిడి చేస్తే లొంగలేదు..అదీ కేసీఆర్ అంటే.నేను వున్నప్పుడు రైతు బంధు ఎట్లా వస్తుండే. గుర్తు తెచ్చుకోరి.మళ్ళీ మనమే వస్తాం. భయం వద్దు. మన హక్కుల కోసం కొట్లాడుతాం.మిములను నిద్ర కూడా పోనియ్యం.

**బిడ్డ జాగ్రత్త**

సంపూర్ణ వాటా వచ్చేంత వరకు పోరాటం చేస్తాం. అఖిల పక్షాన్ని ఢిల్లీ తీసుకుపోవాలి.24 ఏండ్లు కొట్లాడిన.కానీ కాంగ్రెస్ వాళ్లు కృష్ణా నీళ్లను తీసుకుపోయి కేంద్రానికి అప్పజెప్పారు.రాష్ట్రపతి పాలన పెడతాం అన్నా కూడా తలొగ్గలేదని గుర్తు చేసుకున్నారు.ఇవ్వాళ వీళ్ళు అప్పజెప్పారు.కాంగ్రెస్ వాళ్లే ఇచ్చారు అని ఢిల్లీ ప్రభుత్వం కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారని, పిచ్చి ప్రేలాపణలు ఆపాలి.అఖిలపక్షం తీసుకొని ఢిల్లీకి తీసుకుపోవాలన్నారు.6 నెలలో తేల్చండి అని ట్రిబ్యునల్ పై ఒత్తిడి చేద్దాం.ఇది మునపటి తెలంగాణ కాదు.. టైగర్ తెలంగాణ ఇది. అని కేసిఆర్ ధీమా వ్యక్తం చేశారు. చలో నల్గొండ సభలో ఉమ్మడి నల్గొండ జిల్లా పార్టీ శ్రేణులతో పాటు ఎంపీలు, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోర్టు ఆదేశాలు వున్నా... అధికారుల నిర్లక్ష్యం వల్ల టెండర్ కోల్పోయామంటూ మహిళ ఆవేదన



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 13, (నినాదం న్యూస్):** అధికారుల జాప్యం, నిర్లక్ష్యం వలన కోర్టుకు పోయి ఆదేశాలు తెచ్చుకున్నప్పటికీ తమకు టెండర్లలో పాల్గొనే అవకాశం లేకుండా పోయిందని మిర్యాలగూడ పట్టణానికి చెందిన గజ్జి అమృతవల్లి ఆరోపణలు వ్యక్తం చేశారు. మంగళవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పౌరసరఫరాల ఎం ఎల్ ఎస్ పాయింట్ స్టేజి 1,2 టెండర్లలో పాల్గొనెందుకు వచ్చిన తమను రేషన్ డీలర్ బంధువులు పాల్గొనే అవకాశం లేదంటూ అధికారులు అడ్డు చెప్పారని, దీనిపై హైకోర్టును ఆశ్రయించిన తమకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ చివరి రోజు వరకు అధికారులు జాభ్యం చేశారని దానివలన కాంట్రాక్ట్ టెండర్ దక్కించుకునే అవకాశం లేకుండా పోయిందని గజ్జి అమృతవల్లి ఆవేదన వ్యక్తం చేశారు. 1983 నుండి1993 వరకు తన భర్త గజ్జి మధు రేషన్ డీలర్ గా పని చేస్తూనే స్టేజ్ వన్,స్టేజ్ టు కాంట్రాక్టర్ గా టెండర్ల లో పాల్గొన్నారు. తమ కుటుంబం పై అక్కసు తో ఇతర కాంట్రాక్టర్లు కొందరు 1994లో రేషన్ డీలర్లు, కుటుంబ సభ్యులు కాంట్రాక్టు టెండర్లలో పాల్గొనే అవకాశం లేదంటూ అప్పటి అధికారు లను మచ్చిక చేసుకొని నిలిపివేశారు అన్నారు. దీనిపై తమ కోర్టును ఆశ్రయించగా ఈనెల 7వ తారీఖున హైకోర్టు డీలర్లు వారి కుటుంబ సభ్యులు టెండర్లో పాల్గొనే అవకాశం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసిందని, అట్టి ఆదేశాల ప్రతులను సంబంధిత అధికారులకు అందజేసినప్పటికీ, టెండర్ల చివరి రోజు అయిన 9వ తేదీ వరకు మభ్యపెట్టి, చివరి రోజు టెండర్లు వేసుకోవాలని తెలిపారని కానీ చివరి రోజు టెండర్ల కోసం జనాలు ఎక్కువగా ఉండటంతో క్యూ లైన్ లో నిలుచున్నప్పటికీ సమయం దాటిపోవడంతో టెండర్ దాఖలు చేసే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎమ్, ఎల్ ఎస్ పాయింట్ స్టేజి వన్ స్టేజి 2లకు నిర్వహించిన టెండర్లను రీ కాల్ చేసి తిరిగి కొత్తగా టెండర్లు పిలవాలని కోరారు.

## సివిల్ సప్లై స్టేజ్ టు కాంట్రాక్ట్ టెండర్ల ప్రక్రియ ఏకపక్షంగా సాగింది...



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 13, ( నినాదం న్యూస్):** పాత కాంట్రాక్టర్లకు మేలు చేసేలా వ్యవహరిస్తూ అధికారులు ఏకపక్షంగా చేసిన పౌర సరఫరాల శాఖ స్టేజ్ టు టెండర్ల ప్రక్రియను రద్దు చేసి తిరిగి పారదర్శకంగా నిర్వహించాలని కూరెళ్ళ శివశంకర్,కూరెళ్ళ వెంకటచారి, కుమ్మరి సందీప్ లు డిమాండ్ చేశారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను పూరసరఫరాల ఎంఎల్ఎస్ పాయింట్ స్టేజ్ 2 కాంట్రాక్టర్ కోసం టెండర్లను ఆహ్వానిస్తూ ఈ నెల ఒకటో తారీఖున పేపర్లో ప్రకటన ఇచ్చిన అధికారులు చివరి తేదీ 9వ తారీకుగా పేర్కొన్నారన్నారు. టెండర్లపై విస్తృత ప్రచారం చేయని అధికారులు, పాత కాంట్రాక్టర్లకి లబ్ధి చేకూర్చేలా కఠిన నిబంధనలు పెట్టారన్నారు. జిల్లా వ్యాప్తంగా 8 ఎంఎల్ఎస్ పాయింట్లు ఉండగా గతంలో ఒక్కో ఎంఎల్ఎస్ పాయింట్ స్టేజ్ టు టెండర్ కోసం 10 నుండి 20 వరకు దరఖాస్తులు వచ్చేవని, కానీ అధికారుల తీరు వలన జిల్లావ్యాప్తంగా ఉన్న ఎనిమిది ఎం ఎల్ ఎస్ పాయింట్ల కోసం కేవలం 20 దరఖాస్తులు మాత్రమే వచ్చాయన్నారు. దీనివలన ప్రభుత్వ ఆదాయం తగ్గిపోయింది అన్నారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి, టెండర్లు రీకాల్ చేయాలని, విస్తృతంగా ప్రచారం నిర్వహించి తిరిగి టెండర్ల ప్రక్రియ కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# రేడియో ఒక మధుర జ్ఞాపకం...

- ప్రస్తుతం వినిపించని మాటలు, పాటలు
- పెరిగిపోయిన కలర్ టీవీలు, ఫోన్లు
- రానురాను పూర్తిగా కనుమరుగు






**కోదాడ, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** రేడియో ఈ పేరు వింటే చాలు ఒకప్పుడు కాలక్షేపానికి వినోద ప్రచార సాధనంగా నిలిచింది. నాడు రేడియోలో వచ్చే ధ్వని కార్యక్రమాలు మనసుతో చూసేలా కంటికి కదలాడేవి. సుప్రభాత పాటలతో పల్లెలను, పట్ట ణాలను మేలుకొల్పేవి. సినిమా, జానపద గీతాల ప్రసారాలతో మనసును ఉరకలెత్తించేవి. మధ్యాహ్నం కార్మిక లోకాన్ని తట్టి లేపేవి. సాయంత్రం రేడియోలో వచ్చే వార్తలు, వ్యవసాయ సాగు పద్దతులు జనరంజకంగా పలకరించేవి. అలసిన ప్రతి ఒక్కరికీ కమ్మనైన సంగీతం తో మనసును ఓలలాడించి నిద్ర పుచ్చేవి. కానీ శాస్త్ర పరిజ్ఞానం పెరిగిపోయి కలర్ టీవీలు, సెల్ ఫోన్ల రాకతో రేడియోలు కనుమరుగయ్యాయి. రేడియోతో ఉన్న తమ అనుబంధాన్ని ఒదులుకో లేక కొందరు రేడియో ప్రియులు రేడియోలను భద్రంగా దాచుకుంటూ వాటితో ఉన్న జ్ఞాప కాలను నెమరు వేసుకుంటున్నారు.

**కనిపించని రేడియో....**

శాస్త్ర పరిజ్ఞానం పెరిగిపోవడంతో మొదట బ్లాక్ అండ్ వైట్ టీవీల రాకతో కాస్త వెనుక బడ్డ రేడియోలు కలర్ టీవీలు ఇంటింటికీ రంగ ప్రవేశం చేశాక పూర్తిగా మూలన పడ్డాయి. ప్రస్తుతం ప్రతీ ఒక్కరి జేబులో సెల్ ఫోన్లు మార్మోగి పోతుండడం తో రేడియోలు పూర్తిగా కనురుగయ్యాయి. సెల్ఫోన్లో ప్రపంచం నలుమూలల్లో జరిగే వార్తా విశే షాలు ఎప్పటికప్పుడూ తెలిసి పోతుండటంతో రేడియోల వినియోగం ప్రశ్నార్థకంగా మారింది.

**రేడియో దినోత్సవం...**

రేడియో కనుమరుగై పోతున్న క్రమంలో యునెస్కో 36 వ కాన్ఫరెన్స్ సమావేశంలో 2011 నవంబర్ 13 న తీసుకున్న తీర్మాణం ప్రకారం 2012 ఫిబ్రవరి 13 న తొలి సారిగా అంతర్జాతీయ రేడియో డేగా ప్రారంభమయ్యాయి.

**ఇప్పటికీ దాచుకున్నా..**
**- ఎండీ.హామీద్, ఖానాపురం**
**పిండి మిల్లు యజమాని..**

నా చిన్నప్పుడు ఎక్కువ రేడియోతోనే సోపతి ఉండేది. అప్పుడు రేడియోలు పెద్ద పెద్ద వాళ్ల ఇళ్లల్లో ఉంటుండే. నాకు కూడా ఒక రేడియో కొనుక్కోవాలని అనిపించింది. నాడు బ్యాటరీలతో రేడియోలు పని చేస్తుండే. రాను రాను ఇంటింటికీ కలర్ టీవీలు, సెల్ ఫోన్లు రావడంతో రేడియోలు మూలకు పడ్డాయి. ఇప్పుడు రేడియోలు వాడాలంటే బ్యాటరీలు మార్కెట్లో దొరకడం లేదు. వాటిని రిపేరు చేసే వాళ్లు లేకుండా పోయారు.

# మేడారం జాతరకు 150 మంది సిబ్బంది, 20 బస్సులు

- ఆర్టీసీ డిపో మేనేజర్ బి పాల్



**మిర్యాలగూడ ఫిబ్రవరి 13, (నినాదం న్యూస్):** మేడారం కుంభమేళ మహా జాతరకు నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఆర్టీసీ డిపో నుంచి 150 మంది సిబ్బంది పాల్గొన్నారని డిపో మేనేజర్ బి.పాల్ తెలిపారు. మంగళవారం ఆర్టీసీ డిపోలో విలేకరులతో డిపో మేనేజర్ పాల్ మాట్లాడుతూ 20 ఆర్టీసీ బస్సులు, డ్రైవర్ 40 మంది, కండక్టర్లు 20 మంది మెకానికులు 6 మంది ఈ నెల 16న కొత్తగూడెం ఆర్టీసీ డిపోకు రిపోర్ట్ చేస్తారని, వారందరూ అక్కడి నుంచి సమ్మక్క సారలమ్మ జాతరలో ఆర్టీసీ విధులలో హాజరవుతారని ఆయన తెలిపారు. మిర్యాలగూడ డిపో నుంచి మరో 40 మంది డ్రైవర్లు, కండక్టర్లు, వాలంటరీలుగా వరంగల్ ఆర్టీసీ కు రిపోర్ట్ చేస్తారని అక్కడి నుంచి వారు ఆర్టీసీ సేవలలో పాల్గొంటారని తెలిపారు. జాతరకు బస్సులు సిబ్బంది వెళ్తున్న కారణంగా మిర్యాలగూడ డిపో పరిధిలోని ఇరికిగూడెం తడకమళ్ళ, అడవిదేవులపల్లి, వీర్లపాలెం, కేశవపురం, తదితర గ్రామాలకు బస్సులు కొన్ని అందుబాటులో ఉండవన్నారు. మిర్యాలగూడ డిపో నుంచి విజయవాడ హైదరాబాద్ తదితర నగరాలకు ఇతర ప్రాంతాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బస్సులు యధావిధిగా నడుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి సీఐ సంధ్యారాణి ఉన్నారు.

# చెరువు నుండి నీటిని అక్రమంగా మళ్లింపు...?





**కోదాడ, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** అనంతగిరి మండలం వాయిల సీంగారం గ్రామంలోని ఊర చెరువు నుండి గుర్తు తెలియని వ్యక్తులు నీటిని వదులుతున్నారు. నీటిని వృధాగా వదలడంతో చెరువు కింద ఉన్న పంట పొలాలు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాబోతున్నది వేసవికాలం కావడంతో చెరువులో నీరు పూర్తిగా లేకుండా పోతే గ్రామంలో నీటి కొరత ఏర్పడుతుందని, మూగజీవాలకు నీటి దాహార్తి తీర్చుకునే అవకాశం లేకుండా పోతుందని, అంతేకాకుండా భూగర్భ జలాలు సైతం అడుగంట ప్రమాదం ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అధికారుల అనుమతి లేకుండా నీటిని తరలిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# గాలి మాటలు కాదు నిజమేంటో నిరూపించు

- ఎంపీ హోదాలో ఉండి నోటికి ఏది వస్తే అది మాట్లాడొద్దు
- దమ్ముంటే మెడిగడ్డ బ్యారేజ్ సబ్ కాంట్రాక్టు ఎవరికి ఇచ్చారో తేల్చాలి
- బండి సంజయ్‌కి దేవుడి మీద ప్రేమ ఉంటే వేములవాడకు నిధులు ఎందుకు తేలేదు
- కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్



**కరీంనగర్, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్):** మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో ఎల్అండ్ టీ సంస్థ కరీంనగర్ మాజీ ఎంపీ బెదిరించడంతో అతడి బంధువులకు సబ్ కాంట్రాక్టు ఇచ్చారని, సబ్ కాంట్రాక్టు పనులు చేసిన వారిని అరెస్టు చేయాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ గాలిమాటలు మాట్లాడుతున్నారని గిసొంటి సోయిలేని మాటలు మానుకుని అసలు నిజాలేంటో బండి సంజయ్ నిరూపించాలని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఎంపీ హోదాలో ఉండి బండి సంజయ్ మతిలేని మాటలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఎంపీ హోదాలో ఉన్న వ్యక్తి ప్రతి మాటకు ఒక పద్ధతి ఉంటుందని, కానీ బండి సంజయ్ ఇలా అడ్డగోలు గా గాలిమాటలు మాట్లాడితే ప్రజలు పట్టించుకోరని పేర్కొన్నారు.బండి సంజయ్ ని సూటిగా అడుగుతున్న,ఎల్ అండ్ టి సంస్థ మేడిగడ్డ సబ్ కాంట్రాక్టు ఎవరికి ఇచ్చిందో తెలిస్తే పేరు బయట పెట్టాలని, అసలు మాజీ ఎంపీ ఎవరో, అతడి బంధువులు ఎవరో చెప్పాలని,బండి సంజయ్ ఎవరిని అన్నారో చెప్పాలని అన్నారు.బండి సంజయ్ కి ధైర్యం లేదు ఆరోపణలు చేస్తే ధైర్యంగా నిజాలు చెప్పాలని పేర్కొన్నారు.నేను 2014-2019 వరకు ఎంపీగా ఉన్నానని, అంతకు ముందు పొన్నం ప్రభాకర్, కేసీఆర్, చెన్నమనేని విద్యాసాగర్ రావు, ఎల్.రమణ గార్లు ఎంపీలుగా ఉన్నారని ఇందులో ఎవరి బంధువులకు మేడిగడ్డ బ్యారేజ్ సబ్ కాంట్రాక్టు ఇచ్చారో బండి సంజయ్ సమాధానం చెప్పాలన్నారు. బండి సంజయ్ ఎల్అండ్ టి సంస్థ సబ్ కాంట్రాక్టు ఇచ్చిందా లేదా అనే విషయాన్ని ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ని అడిగి బయట పెట్టాలని అన్నారు.

ఎంపీగా గెలిచి ఐదేళ్లు అవుతున్నా బండి సంజయ్ కి ఐదేళ్లలో ప్రజలు గుర్తుకు రాలేదని ఇప్పుడు ఎన్నికలు రాగానే మళ్లీ బండి సంజయ్ కి ప్రజలు గుర్తుకు వచ్చారని,ఐదేళ్లలో ఐదు కొత్తల నిధులు తేలేదని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని బండి సంజయ్ పాదయాత్ర చేస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం, హరితహారం, నేషనల్ హెల్త్ మిషన్, వంటి పథకాలకు కేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా నిధులు ఇస్తుందని, అవన్నీ తన నిధులేనని బండి సంజయ్ చెప్పడం ఏంటన్నారు.ఎంపీగా ఐదేళ్ల లో బండి సంజయ్ ఏం సాధించారొ చెప్పాలని, అభివృద్ధి కి నిధులు తేవడం చేతకాక బండి సంజయ్ గెలికి కయ్యం పెట్టుకుంటున్నారని అన్నారు.ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి ఖాయమని గ్రహించి బండి సంజయ్ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు.నేను 2014-2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కేంద్రానికి వందల సంఖ్యలో లేఖలు రాయడం జరిగిందన్నారు.మేడిగడ్డ ప్రాజెక్టు సబ్ కాంట్రాక్టర్ ఎవరనేది బండి సంజయ్ చెప్పకుంటే నిరాధారమైన ఆరోపణలు మాట్లాడినట్లు గ్రహించి బండి సంజయ్ తప్పును అర్థం చేసుకుని పాదయాత్ర రద్దు చేసుకుని వెళ్లిపోవాలన్నారు.బీజేపీ సిద్ధాంతాలకు అనుగుణంగా బండి మాట్లాడటం లేదు.
పచ్చి అబద్దాలు చెబుతూ, ప్రజల్లో అలజడి సృష్టించాలని చూస్తున్నారని పేర్కొన్నారు.నేను ఎంపీగా 2019 లో ఓటమి చెందిన కూడా కరీంనగర్ లొనే ఉన్నానని....కానీ బండి సంజయ్ ఎంపీగా గెలిచి ఏనాడైనా ప్రజా సమస్యలపై సంధించారా...గ్రామాల్లోకి వెళ్ళారా అని ప్రశ్నించారు.బండి సంజయ్ ఎప్పుడు మతం ముసుగులో రాజకీయం చేస్తూ కుల,మతాల మధ్య చిచ్చు పెట్టె ప్రయత్నం చేస్తున్నారని, వేములవాడ,కొండగట్టు, ఇల్లందకుంటా సీతారామాలయం గుడుల అభివృద్ధి కోసం బండి సంజయ్ నయాపైసా నిధులు తేలేదని అన్నారు.

# నాడు రాష్ట్రం కోసం..నేడు రాష్ట్ర హక్కుల కోసం.. చలో నల్గొండ..



## మాజీ ఎమ్మెల్యే చల్లా...

**పరకాల ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్) :** నాడు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన పోరాటయోధుడు కేసీఆర్ నేడు రాష్ట్ర హక్కుల కోసం చలో నల్గొండలో ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ బహిరంగ సభకు పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తో కలిసి పెద్ద ఎత్తున బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా మాట్లాడుతూ కృష్ణా నదిపై శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలను కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని నిరసిస్తూ, ప్రాజెక్టులను కె ఆర్ ఎం డి కి అప్పగించడం వల్ల రాష్ట్రానికి జరిగే నష్టాలను ప్రజలకు వివరించడానికి, తెలంగాణ హక్కుల పరిరక్షణ కొరకు బీఆర్ఎస్ అదినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు .కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నేడు నల్లగొండ జిల్లా కేంద్రం నందు తలపెట్టిన భారీ బహిరంగ సభకు మద్దతుగా పరకాల నియోజకవర్గంలోని పరకాల,పరకాల మున్సిపాలిటీ, నడికుడ,ఆత్మకూరు, దామేర, గీసుగొండ,సంగెం మండలాలు మరియు వరంగల్ కార్పొరేట్ 15,16,17 డివిజన్ల నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బయలుదేరడం జరిగింది అని అన్నారు.



# మళ్లీ కాళేశ్వరం వెళ్లాల్సిన అవసరం ఏముంది?

- మంత్రులు, ఇంజనీర్లు కాళేశ్వరం ఎప్పుడో వెళ్లి నివేదిక ఇచ్చారు కదా
- కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదు?
- క్రిష్ణా నీటి పేరుతో బీఆర్ఎస్, కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ డ్రామాలాడుతున్నయ్
- ముక్కు నేలకు రాసి బీఆర్ఎస్ నేతలు క్షమాపణ చెప్పాలి
- కోనరావుపేట ప్రజాహిత యాత్రలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై సంజయ్ ఫైర్
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

**కరీంనగర్, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్):** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మంత్రులు హెలికాప్టర్ లో కాళేశ్వరం వెళ్లొచ్చారు. ఇంజనీరింగ్ నిపుణుల బృందం వెళ్లి విచారణ జరిపి నివేదిక కూడా ఇచ్చింది. కేంద్ర బృందం కూడా ప్రాజెక్టును సందర్శించి నివేదిక ఇచ్చింది. మళ్లీ సీఎంసహా మంత్రులంతా వెళ్లాల్సిన అవసరం ఏముంది కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్, క్రిష్ణా నీటిపై నల్గొండలో సభ పేరుతో బీఆర్ఎస్ నాటకాలాడుతున్నయ్. విలువైన అసెంబ్లీ సమయాన్ని వృధా చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేశాయ్అం టూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రూ.లక్ష కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసిన కేసీఆర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పు చేశానని ముక్కు నేలకు రాసి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. అట్లాగే ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయనందుకు కాంగ్రెస్ పార్టీ కూడా క్షమాపణ కోరాలన్నారు.ప్రజాహిత యాత్రలో భాగంగా 4వ రోజు మధ్యాహ్నం కోనరావుపేట మండల కేంద్రానికి వచ్చిన బండి సంజయ్ కు స్థానిక ప్రజలు పూలు చల్లి, హారతిపట్టి ఘన స్వాగతం పలికారు. ఊహించని రీతిలో వేలాది మంది ప్రజలు బండి సంజయ్ ను చూసేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బండి సంజయ్ స్థానికులను ఉద్దేశించి ప్రసగిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరుపై నిప్పులు చెరిగారు. అనంతరం మీడియాతోనూ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల డ్రామాలను ఎండగట్టారు. మీకోసం బీజేపీ కొట్లాడితే కాంగ్రెస్ కు ఎందుకు ఓటేశారని దేశమంతా చర్చ జరుగుతోంది. మోదీ ప్రభుత్వం 2.4 లక్షల ఇండ్లు తెలంగాణకు ఇస్తే.. కేసీఆర్ ఒక్క డబుల్ బెడ్రూం కట్టియ్యలే. మీ కోసం 16 వందల కిలోమీటర్లు తెలంగాణ మొత్తం పాదయాత్ర చేసిన. త్యాగాలు మేం చేస్తే భోగాలు కాంగ్రెస్ అనుభవిస్తోంది. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదు? రైతులకు రుణమాఫీ రూ.2లక్షలు, ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు బంధు ఇయ్యలే. 6 గ్యారంటీలకు దిక్కులేదు. మీరు ఓట్లేసి గెలిపిస్తే కాంగ్రెస్ చేసిన మేలు ఎందని ప్రశ్నించారు.





## పరకాలలో సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...

**పరకాల, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడిగడ్డ ప్రాజెక్టు పరిశీలనలో భాగంగా మంగళవారం పరకాల పట్టణం మీదుగా వెళుతున్న సీఎం రేవంత్ రెడ్డికి పరకాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు కోలా హాలంతో స్వాగతం పలుకుతూ అభివాదంతో జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ పెద్ద ఎత్తున నినాదలతో స్వాగతం పలికారు. సీఎం వారికి చేయి ఊపుతూ కృతజ్ఞతలు తెలిపారు .. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మండల నాయకులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బేటి బచావో...బేటి పడావో...

- ప్రాజెక్టు సిడిపిఓ భాగ్యలక్ష్మి



**పరకాల ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్) :** నడికుడ మండల కేంద్రంలోని రైతువేదిక నందు ప్రాజెక్టు సిడిపిఓ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ సాధికారిక ఆడ మగ మధ్య వివక్షత చూపురాదని ఆడపిల్లల పట్ల ప్రాముఖ్యత చూపించాలని పలు అంశాలను వివరించడం జరిగింది సుకన్య సమాధి యోజన మహిళ సామాన్ యోజన గురించి సీనియర్ సిటిజన్స్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారిక సంస్థ స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లెటర్ సి లావణ్య. సూపర్వైజర్ శ్రీదేవి. అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

- ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి హాలవత్ లింగన్న



**కేసముద్రం ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను, వైఫల్యాలను వ్యతిరేకిస్తూ ఈనెల 16న దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు ఐక్యంగా కార్మికుల పారిశ్రామిక సమ్మె ,గ్రామీణ భారత్ బంద్ ను నిర్వహిస్తున్నట్లు దీనిలో పెద్ద ఎత్తున రైతులు, కార్మికులు పాల్గొనాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి హాలావత్ లింగన్న లు పిలుపునిచ్చారు. కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో పారిశ్రామిక సమ్మె బిగ్రామీణ భారత్ బంద్ పోస్టర్ లను అవిష్కరించారు. ఈ సందర్భంగా లింగన్న పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను ధ్వంసం చేస్తూ కార్పొరేట్లకు అమ్మేస్తున్నదని, ప్రైవేటీకరణ విధానాలను మరింతగా పెంపొందించిందని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీ ఉన్న భర్తీ చేయకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని దానితో ఉద్యోగ, ఉపాది అవకాశాలు లేక నిరుద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కంపెనీల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతుందన్నారు. 8గంటల పనిని రద్దు చేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తూ కార్పొరేట్లకు కార్మిక శ్రమను దోచిపెడుతున్నారని విమర్శించారు. పిఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తూ, కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి మోడీ ప్రభుత్వం స్వస్తి పలికిందని అన్నారు. దేశంలో పెట్రోల్, డీజిల్,గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి పేదరికం, ఆకలి, నిరుద్యోగం పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మతతత్వ విధానాలను, సనాతన ధర్మ సూత్రాలను అమలు చేస్తుందని, దళితులు, ముస్లిం,మైనార్టీల పై,ప్రజాస్వామిక వాదులపై దాడులు జరిగాయని, ఇతర మతస్థుల మనోభావాలను దెబ్బతీస్తుందని, రాజ్యాంగానికి లౌకిక విలువలకు తిలో దాకలిస్తూ స్వార్థపూరిత ప్రయత్నాలను కొనసాగిస్తుందని అన్నారు. రైతులు ఢిల్లీలో సంవత్సరం కాలం పాటు ఉద్యమం కొనసాగిస్తే మూడు రైతు చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి నిలబెట్టుకోలేదని అన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం ఏర్పాటు చేయకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. కార్పొరేట్లకు ఊడిగం చేయడానికి ప్రయత్నిస్తుందని దీనికి వ్యతిరేకంగా రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా నాయకులు పిన్నోజు చంద్రమౌళి చిట్టిమల్ల అశోక్ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ నాయకులు అన్నారపు హనుమంతు బంటు వీరన్న సుధాకర్ తదితరులు పాల్గొన్నారు .

## పదో తరగతిలో ప్రతి విద్యార్థి సక్సెస్ అయ్యేలా

# కృషి చేయాలి





- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ధైర్యాన్ని, భరోసా ను కల్పిస్తూ నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ వారి ఉన్నతికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూల్, కే.జి.బి.వి. తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులతో పదవ తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి భరాసా కల్పించి పరీక్షలకు సనద్దం చేయాలని అన్నారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయ వర్గం కృషిచేయాలని, పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులను దత్తత తీసుకొని చవించాలనీ తెలిపారు. తొలుత విద్యార్థి యొక్క సైకాలజీ తెలుసుకొని ఆ విద్యార్థిని చదువు వైపు కల్పించాలని సూచించారు. విద్యార్థులను స్వంత పిల్లల్లా చూడాలని, వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలనీ అన్నారు. వచ్చే నెల లోగా చదువులో వెనుకబడిన విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని అన్నారు. పాఠశాలలకు సక్రమంగా వెళ్తున్నది, లేనిది ఆయా హాస్టల్ వార్డెన్లు ప్రధాన ఉపాధ్యాయ లను కలిసి తెలుసుకోవాలనీ అన్నారు. ఉపాధ్యాయులు చదువు నేర్పించడం పాటు రానున్న ఎన్నికల విధులు, పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. విద్యార్థులకు సులభంగా అర్థం అయ్యే రీతిలో బోధించడం, చదివించడం జరగాలని, వారిని ఉన్నత స్థాయికి తీసుకు రావలసిన బాధ్యత గురువు లాపై ఉంటుందని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ, పేద వర్గాల పిల్లలు ప్రభుత్వ బడులకు రావడం జరుగుతుందని, వారికి మంచి బోధన అందించాలని అన్నారు. ఉపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. స్వంత పిల్లల్లా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా బిసి, మైనార్టీ సంక్షేమ అధికారి సాయిబాబా, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి నీలిమ, పాల్గొన్నారు.

# చిన్నారులు విటమిన్ ఏ ద్రావణం వేసుకోవాలి...

- జమ్మికుంట ఎంపీపీ దొడ్డే మమత ప్రసాద్...



**జమ్మికుంట ఫిబ్రవరి 13:(నినాదం న్యూస్):** చిన్నారులు విటమిన్ ఏ ద్రావణం వేసుకోవాలని జమ్మికుంట ఎంపీపీ దొడ్డే మమతా ప్రసాద్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఈనెల 13 నుండి విటమిన్ ఏ ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నది. అందులో భాగంగా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సనజవేరియా పర్యవేక్షణలో మంగళవారం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు అంగన్వాడీ కేంద్రాలలో 9 నెలల నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికీ విటమిన్ ఎ ద్రావణం ఇవ్వడం జరుగుతుందని 20వ తేదీ 27వ తేదీలలో ఎన్ డి డి కార్యక్రమం ఉన్నందున ఆ తేదీలలో నిర్వహించబడదని తెలిపారు. 9 నెలల నుండి 5 సంవత్సరాల పిల్లలందరికీ విటమిన్ ఎ ద్రావణం పూర్తి అయ్యేవరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని అలాగే తొమ్మిది నెలల నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఐదు సంవత్సరాలు పూర్తి అయ్యేవరకు విటమిన్ ఎ ద్రావణం వేసుకోవాలని అన్నారు. విటమిన్ ఎ ద్రావణం అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలలో అందుబాటులో ఉంటుందని ఇప్పటికే విటమిన్ ఎ ద్రావణం ఇవ్వబడి ఉంటే కనీసం నాలుగు నెలలు గ్యాప్ ఉండాలని విటమిన్ ఎ అనేది కంటి చూపునకు తోడ్పడే విటమిన్ అని ఈ విటమిన్ లోపం వలన పిల్లలలో రే చీకటి కార్నియా రెటీనా దెబ్బ తినే ప్రమాదం ఉందని కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డే మమత ప్రసాద్ పెద్దంపల్లి గ్రామంలో విటమిన్ ఎ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు విటమిన్ ఎ ద్రావణం వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులలో కంటి చూపు సమస్యలు రాకుండా ఉండాలంటే విటమిన్ ఏ ద్రావణం వేసుకోవాలని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు భద్రత పథకం చెక్కు అందజేత

**జగిత్యాల, ఫిబ్రవరి13 (నినాదం న్యూస్):** వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ అనారోగ్యం చనిపోయిన ఏ ఎస్ ఐ రాజమల్లయ్య కుటుంబానికి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ భద్రత పథకం కింద మంజూరు కాబడిన రూ. 7,63,040 రూపాయల చెక్కును రాజమల్లయ్య భార్యకు అందచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజమల్లయ్య కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి అమర్నాథ్, సూపరిండెంట్ నయీం పాల్గొన్నారు.



# స్వామి వారిని దర్శించుకున్న రాచకొండ రామగుండం సీపీలు





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 నినాదం న్యూస్** మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ (కాళేశ్వరం ) బ్యారేజీ సందర్శనకు విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేల బృందానికి బందోబస్త్ కు వచ్చిన రాచకొండ సీపీ తరుణ్ జోషి మరియు రామగుండం సీపీ పి శ్రీనివాస్ కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు విరిరువురికి ముందుగా అర్చకులు రాజగోపురం నుండి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి స్వామివారికి అభిషేకంతో అమ్మవారి ఆలయంలో దర్శనంతరం ఆలయ పూజారులు స్వామి వారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి వారికి స్వామివారి తీర్థ ప్రసాదలు అందజేశారు ఈ కార్యక్రమంలో అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు



# డిమాండ్ వృత్తుల్లో శిక్షణ తీసుకోవాలి

- జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి సత్తమ్మ

**జగిత్యాల, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్):** మార్కెట్లో డిమాండ్ ఉన్న వ్యాపారాల్లో ఉపాధి శిక్షణ పొందాలని జగిత్యాల జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి సత్తమ్మ అన్నారు. రాష్ట్ర ఉపాధి శిక్షణ శాఖ, నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ సంకల్ప్ కార్యక్రమంలో భాగాలు మంగళవారం జగిత్యాల పట్టణంలోని సుఖీభవలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో నైపుణ్య శిక్షణ స్వయం ఉపాధి వేతన ఉపాధి పై అవగాహన కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వృత్తి నైపుణ్యా నిపుణులు వివిధ అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పట్టణానికి చెందిన దాదాపు 100 మంది మహిళలు పాల్గొన్నారు.

# అయోధ్యకు వెళ్లి వచ్చిన రామ భక్తులకు ఘన స్వాగతం

- అయోధ్య దర్శనం సర్వపాప నివారణ
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని రామ భక్తులు ఈనెల 8వ తేదీ రోజున ప్రత్యేక రైలులో అయ్యోధ వెళ్లి శ్రీరాముని దివ్య దర్శనం చేసుకొని తిరిగి వచ్చిన బీజేపీ జిల్లా ఉపాధయక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్,బీజేపీ నాయకులు,రామ భక్తులకు జమ్మికుంట రైల్వే స్టేషన్ లో మంగళ హారతులు,పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ హిందువుల ఆరాధ్యదైవమైన శ్రీరాముడు పుట్టిన అయోధ్యలో రామ మందిరం నిర్మాణం కోసం 500 సంవత్సరాల హిందువుల కోరిక అని, గుడి నిర్మాణ పోరాటంలో అనేక మంది హిందువులు అసువులు భాషరని గుర్తుచేశారు. బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో అయోధ్యలో రామ మందిర నిర్మాణం ఒక ప్రధాన అంశమని, దానిని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం చాకచక్యంగా చొరవ తీసుకొని ఎలాంటి గొడవలకు తావులేకుండా కోట్లాది హిందువుల కలను సహకారం చేశారని కొనియాడారు. ప్రత్యేక రైలులో వెళ్లిన రామభక్తులు భక్తి శ్రద్ధలతో,సంతోషంగా రాముని దర్శనం చేసుకుని తిరిగి వచ్చారని, అలాగే జిల్లాలోని అనేకమంది హిందువులు, రామభక్తులు రాముడు పుట్టిన అయోధ్యలో రామ మందిర దర్శనాన్ని చేసుకొని రాముని (దేవుని) కృపకు పాత్రులు కాగలరని అన్నారు.



## అభివృద్ధి పనులపై మేయర్ సమీక్ష

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమీషనర్ రామకృష్ణ రావు, ఎస్. ఈ సత్యనారాయణ తో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు, పెండిగ్ లో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు,కావాల్సిన నిధులు,అవసరమైన మౌలిక సదుపాయాలపై సమావేశంలో చర్చించారు. సమీక్ష సమావేశంలో మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి, పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్పొరేషన్ పరిధిలో రోడ్లు,డ్రైనేజ్ లు,పార్క్ ల అభివృద్ధి,ట్రాఫిక్ ఇబ్బందులు నియంత్రణ,రోడ్ ప్యాచ్ వర్క్స్ ,విద్యుత్ తీగలకు అడ్డుగా పెరిగిన చెట్ల కొమ్మలు,వాటి తొలగింపు,లేక్ డెవలప్మెంట్,ఫుట్ పాత్ ల పై అక్రమ షాపులు,పండ్లు, ఇతర బండ్ల తొలగింపు,ప్లాస్టిక్ కవర్ల నిషేదంపై తగు చర్యలు, వంటి విషయాలపై ఇంజినీరింగ్,టౌన్ ప్లానింగ్ ,శానిటేషన్,ఎలక్ట్రికల్, హార్టికల్చర్,ఆయా విభాగాల అధికారులతో చర్చించి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంతోష్ నగర్

## ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్



**మహేశ్వరం, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ సృష్టిస్తున్న ఎంతటి వారైన వారిపై కఠిన చర్యలు తప్పవని సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరసింహ నాయక్ ఆదేశం మేరకు ఎస్సై వెంకటప్ప, ఏఎస్ఐ అలివేలు పేర్కొన్నారు. మంగళవారం ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సంతోష్ నగర్ చౌరస్తా ఆర్కె బ్రాండ్ వరల్డ్ షాప్ వద్ద ట్రాఫిక్ ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించారు. ఈ డ్రైవ్ లో ట్రాఫిక్ రద్దీకి ఇబ్బందులను సృష్టిస్తున్న దుకాణదారులపై, గుడ్స్ ఆటోలపై కేసులను నమోదు చేసి జరిమానాలనువిధించారు. రోడ్డుపైనే ఇరువైపుల వాహనాలను నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులను సృష్టిస్తున్నారని అదే విధంగా డీమార్ట్ వివిధ వైన్స్, రెస్టారెంట్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందుల ఫిర్యాదులు వస్తున్నాయని దీనిపై కూడ ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాహనానికి నెంబరు ప్లేట్ కనబడకపోవడం ద్వారా ఎన్నో నష్టాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు, ఉదేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేసినట్లయితే వాహన యజమాని పై మోటర్ వెహికల్ యాక్ట్ 129 (2) రూ. 2వేలు వరకు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష పడే అవకాశం ఉందని ట్రాఫిక్ ఏఎస్ఐ అలివేలు తెలిపారు. వాహనదారులు రోడ్డు ఏకకముందు తమ వాహనానికి ముందు వెనుక నెంబర్ ప్లేట్ సరిగా ఉంచుకొని రోడ్డు ఎక్కాలని ట్రాఫిక్ ఏఎస్ఐ సూచించారు. ఈ డ్రైవ్ ఏఎస్ఐ అలివేలు పలు కేసులను నమోదు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అడవి జంతువులకు విద్యుత్ తీగలను అమరిస్తే..

# కఠినచర్యలు తీసుకుంటాం

**● టేకులపల్లి సిఐ సురేష్**




**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 13 నినాదం న్యూస్:** అడవి జంతువులను వేటాడడానికి ఎవరైనా వ్యక్తులు విద్యుత్ తీగలను అమర్చినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టేకులపల్లి సిఐ సురేష్ హెచ్చరించారు. కొన్ని రోజుల క్రితం ఈ విషయంపై సర్పంచులతో అధికారులతోనూ సమావేశాన్ని కూడా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు అడవి జంతువులను వేటాడే వేటగాళ్లు కరెంట్ తీగలు ఏర్పాటు చేయడం వలన పంట పొలాలకు పనులకు వెళ్లే రైతులు, జంతువులు విద్యుత్ షాక్ గురై ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందన్నారు. జిల్లాలలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు సంభవించి అమాయకులు ప్రాణాలను కోల్పోవడం జరిగిందని తెలియజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ జంతువులను వేటాడడం కోసం కరెంటు తీగలను ఏర్పాటు చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో కూంబింగ్ ఆపరేషన్లో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ ఆఫీసర్ అడవిలో అక్రమంగా ఏర్పాటు చేసిన కరెంట్ తీగలకు తగిలి ప్రాణాలను కోల్పోవడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. ఎవరైనా వ్యక్తులు ఈ విధంగా అక్రమంగా కరెంటు తీగలను ఏర్పాటు చేసినట్టు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

# మెట్రో రైలును పొడిగించండి

**● బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**



**సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)**
మెట్రో రైలును రామచంద్రాపురం, పటాన్చెరు, సంగారెడ్డి వరకు పొడిగించాలని బిజెపి నాయకులు మహా ధర్నా నిర్వహించారు. మహా ధర్నా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి, దుబ్బాక మాజీ శాసనసభ్యులు ఎం. రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా శ్రీమతి గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మెట్రో రైలు ను సంగారెడ్డి వరకు పొడిగించాలని అనేక ధర్నాలు నిర్వహించమని, అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంగారెడ్డి వరకు పొడిగించాలని టిఆర్ఎస్ ప్రభుత్వం కోరడం జరిగిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ప్రభుత్వాన్ని ఒప్పించి సంగారెడ్డి మెట్రో రైలు తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. అదేవిధంగా సంగారెడ్డి జిల్లాలో పటాన్చెరువు, ఇస్నాపూర్, లకడారం, సంగారెడ్డి ప్రాంతాలలో అనేక పరిశ్రమలు ఉండడం వల్ల దేశంలో వివిధ రాష్ట్రాల నుండి కార్మికులు సంగారెడ్డి జిల్లాలో ఉన్నందున సంగారెడ్డి కి రవాణా కోసం మెట్రో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పంజా విజయకుమార్, జానవాడే సంగప్ప, పులిమామిడి రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శిలు రాజశేఖర్ రెడ్డి, కులకర్ణి, మాణిక్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, కన్వీనర్లు కోకన్వీనర్లు మండల అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు పాల్గొన్నారు.

# పిండ మార్పిడితో దేశీయ పాడి సంపద వృద్ధి

**● కోరుట్ల పశు వైద్య అధ్యాపకులు**

**డాక్టర్ కె రామచంద్ర రెడ్డి**



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** పిండ మార్పిడి ద్వారా దేశవాళి దూడలను తెలంగాణలో అభివృద్ధి పరిచేందుకు శాస్త్రీయ ప్రయోగాలు చేస్తున్నట్లు కోరుట్ల పశువైద్య కళాశాల ప్రధాన ఆచార్యులు, పిఎల్ కె. రాంచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని మహిళ సహకార డెయిరీ సభ్యులకు చెందిన పాడి పశువులపై పిండ మార్పిడి పద్ధతులను ప్రయోగించారు. ఈ సందర్భంగా రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ కోరుట్ల పశువైద్య కళాశాల, పివి. నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల మిషన్ చేపట్టినట్లు తెలిపారు. రానున్న ఐదు, ఆరు నెలలో రైతుల ఆవులలో పిండమార్పిడి చేస్తామని, పాడి రైతులు వినియోగించుకోవాలని కోరారు. మేలు జాతి దేశవాళి ఆవుల సంతతిని అభివృద్ధి పరుకొని, ఎక్కుల పాల ఉత్పత్తి, ఆదాయం, ప్రజలకు ఆరోగ్యం చేకూర్చే ఆవు పాలను ఉత్పత్తి చేయడమే లక్ష్యమన్నారు. గ్రామాలలో సుమారు 15 ఆవులకు పిండమార్పిడి ద్వారా గర్భధారణ చేయాలనుకుంటే శాస్త్రవేత్తలు మీ గ్రామాలకే వస్తారని వెల్లడించారు.